జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php


ప్రజాపాలన దినపత్రికలో

న్యూస్ ఈజ్ రైట్

పుట్టినరోజు / ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు రూ. 500

కోర్టు నోటీసులు / పబ్లిక్/ కంపెనీస్ నోటీసులు రూ. 600

Contact : 8886022523, 9000621111, 9948725373



సంపుటి 16 సంచిక 67 విశాఖపట్నం ఆదివారం 29 అక్టోబరు 2023 8 పేజీలు వెల : 5.00


### ఓట్ల తొలగింపు ఆరోపణలతో..

## పగడ్బందీగా ఈసీ సర్వే..

### డ్రాఫ్ట్ ఓటర్ జాబితా సిద్ధం..!

అమరావతి : ఆంధ్రప్రదేశ్ లో గత ఆరు నెలలుగా నకిలీ ఓట్ల పంచాయతీ నడుస్తోంది.. అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీతో పాటు తెలుగుదేశం పార్టీ నేతల మధ్య మాటల యుద్ధం జరుగుతుంది. తమ పార్టీ సానుభూతిపరుల ఓట్లు తొలగించేస్తున్నారంటూ తెలుగుదేశం పార్టీ పదేపదే ఆరోపణలు చేసింది. పలు నియోజకవర్గాల్లో ఓట్లు తీసేశారంటూ ఆధారాలతో సహా ఎన్నికల ప్రధానాధికారి ముకేశ్ కుమార్ మీనాకు ఫిర్యాదు చేశారు. విశాఖ పట్నం, తిరుపతి, విజయవాడ సెంట్రల్, పర్చూరు నియోజకవర్గాల్లో ఓట్ల తొలగింపుపై ఫిర్యాదు చేసింది. రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారితో పాటు కేంద్ర ఎన్నికల సంఘానికి కూడా టీడీపీ నేతలు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ జరిపిన ఎన్నికల కమిషన్ ఓట్ల తొలగింపునకు కారణమైన అధికారులపై చర్యలు కూడా తీసుకుంది. ఇక బూత్ లెవెల్ ఆఫీసర్లు కూడా ఓట్ల తొలగింపునకు పాల్పడుతున్నారంటూ కూడా టీడీపీ ఫిర్యాదు చేసింది. మరోవైపు అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కూడా నకిలీ ఓట్లపై అనేక సార్లు ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేసింది. గత ఎన్నికల్లో టీడీపీకి అనుకూలంగా 60 లక్షల ఓట్లను చేర్చారని, అలాంటి వాటిని ఏరిపారేయాలని కోరింది. ఇక ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓట్లను కలిగి ఉన్న వారి పైనా దృష్టి పెట్టాలని ఈసీని కోరారు వైసీపీ నేతలు. ఏపీతో పాటు ఇతర రాష్ట్రాల్లో ఓట్లు ఉంటే వాటిని తొలగించాలని కోరారు వైసీపీ నేతలు. ఇలా రెండు ప్రధాన పార్టీలు నకిలీ ఓట్లు, ఓట్ల గల్లంతుపై వరుస ఫిర్యాదులు చేశాయి. దీంతో రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముకేశ్ కుమార్ మీనా ప్రత్యేక దృష్టి పెట్టారు. ఇప్పటికే ఇంటింటి సర్వే పూర్తి చేశారు. డ్రాఫ్ట్ ఓటర్ జాబితాను అందుబాటులోకి తీసుకువచ్చారు.

**ఓట్ల తొలగింపుపై పగడ్బందీగా సర్వే**


ఓట్ల తొలగింపు ఆరోపణలతో ఎన్నికల కమిషన్ ఎప్పటికప్పుడు అప్రమత్తంగా వ్యవహరిస్తూ వచ్చింది. అన్ని జిల్లాల కలెక్టర్లకు పక్కాగా ఆదేశాలు జారీ చేసింది. ఆగస్ట్ 21 నుంచి ఇంటింటి ఓటర్ సర్వే చేపట్టింది. రాష్ట్రవ్యాప్తంగా బూత్ లెవెల్ ఆఫీసర్లు ఓట్ల తనిఖీ చేపట్టారు. బూత్ లెవెల్ ఆఫీసర్లతో పాటు ఆయా పార్టీల ఏజెంట్లు కూడా ఇంటింటికీ వెళ్లేలా అవకాశం కల్పించారు. ఇంటింటి సర్వేలో భాగంగా ఎక్కడైనా ఓటర్లు ఉండీ, ఓటు లేనట్లయితే వారిని జాబితాలో చేర్చేలా చర్యలు తీసుకున్నారు.


(మిగతా 6లో..)


### రాష్ట్ర ఉత్సవంగా ఆంధ్రప్రదేశ్

## 'అవతరణ దినోత్సవం'..

### ఘనంగా జరపాలని జగన్ సర్కార్ ఆదేశాలు..




అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని అత్యంత ఘనంగా జరపాలని జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్ర విభజన తర్వాత తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించలేదు. రాష్ట్ర విభజన అమల్లోకి వచ్చిన అపాయింట్ డే అయిన జూన్ 2 ను రాష్ట్ర అవతరణ దినోత్సవం కాకుండా నవ నిర్మాణ దీక్ష చేపట్టేవారు. రాష్ట్ర విభజనకు వ్యతిరేకంగా విజయవాడ బెంజి సర్కిల్ వేదికగా రాష్ట్ర ప్రభుత్వం నవ నిర్మాణ దీక్షలు చేపట్టింది. అయితే 2019లో అధికారంలోకి వచ్చిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని అధికారికంగా ప్రకటించింది. తెలంగాణ ఏపీలో కలవక ముందు ఉన్నప్పటి అవతరణ దినోత్సవం రోజు.. నవంబర్ ఒకటో తేదీని అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది.

**సీఎంవో, రాజ్ భవన్‌తో పాటు అన్ని జిల్లాల్లో అవతరణ ఉత్సవాలు..**

నవంబర్ ఒకటో తేదీన రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా జరపాలని జగన్ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర ఉత్సవంగా అత్యంత వైభవంగా జరపాలని అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. దీనికి సంబంధించి అన్ని జిల్లాల కలెక్టర్లకు, ఎస్పీలకు సాధారణ పరిపాలన శాఖ నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి. తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఉత్సవాల్లో పాల్గొనున్నారు. రాజ్ భవన్‌లో జరిగే వేడుకల్లో గవర్నర్ పాల్గొననున్నారు.

ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం రోజున ఉదయం 10 గంటలకు ముఖ్యమంత్రి జగన్ జాతీయ పతాకాన్ని ఎగురవేస్తారు. ఆ తర్వాత పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించి అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తారు. తెలుగు సంస్కృతిని ప్రతిబింభించేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఢిల్లీలోని ఏపీ భవన్‌లో కూడా రాష్ట్ర అవతరణ ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు ఆయా జిల్లాలోని అధికార యంత్రాంగా ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

## చంద్రబాబును చంపేస్తామని బాహాటంగా చెబుతున్నారు: నారా లోకేశ్



రాజమహేంద్రవరం: తెదేపా అధినేత చంద్రబాబును జైలులో బంధించి ఇవాళ్టికి 50 రోజులైందని.. ఏ తప్పూ చేయకపోయినా వ్యక్తిగత కక్షతోనే ఆయనను అరెస్టు చేశారని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఆరోపించారు..వ్యవస్థలను మేనేజ్ చేసి ప్రజల మధ్యకు చంద్రబాబును రానీయకుండా చేస్తున్నారన్నారు. రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో జ్యుడిషియల్ రిమాండులో ఉన్న చంద్రబాబుతో భువనేశ్వరి, లోకేశ్ శనివారం ములాఖత్ అయ్యారు. అనంతరం జైలు వెలుపల మీడియాతో లోకేశ్ మాట్లాడారు. '' రాష్ట్రంలో వ్యక్తిగత కక్ష సాధింపులు ప్రత్యక్షంగా చూస్తున్నాం. రాజకీయ ప్రత్యర్థులు ఓడిపోయేందుకు కష్టపడటం సహజమే. చంద్రబాబు చనిపోవాలి.. చంద్రబాబును చంపేస్తామని వైకాపా నేతలు బాహాటంగా చెబుతున్నారు. కేసుతో సంబంధం లేని నా తల్లిని కూడా జైలుకు పంపిస్తామని వైకాపాకు చెందిన మహిళా మంత్రి వ్యాఖ్యానించారు. 'నిజం గెలవాలి' పేరుతో ప్రజల్లోకి నా తల్లి వెళ్తే ఆమెను కూడా అరెస్టు చేస్తామంటారా?

మా ఆస్తులు ప్రజల ముందు ఉంచేందుకు సిద్ధం

50 రోజులుగా చంద్రబాబును జైలులో ఉంచి ఏం సాధించారు. కొత్త ఆధారం ఒక్కటైనా ప్రజల ముందు పెట్టారా? స్కిల్, ఫైబర్‌నెట్ ఏ కేసులోనైనా కొత్త ఆధారాలు ఏమైనా చూపారా? పార్టీ ఖాతాకు డబ్బులు వచ్చాయని ఒక్క ఆధారమైనా చూపారా? ఆధారాలు ఉంటే బయట పెట్టాలని సవాల్ చేస్తున్నా. స్కిల్ కేసులో మా కుటుంబ సభ్యులు, మిత్రుల పాత్ర లేదు. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు ఒక్క రూపాయి కూడా అవినీతి చేయలేదు. మా ఆస్తులు, ఐటీ రిటర్న్‌లు ప్రజల ముందుంచేందుకు సిద్ధంగా ఉన్నాం..

## మళ్ళీ కాకరేపుతున్న తాడిపత్రి రాజకీయాలు..



అనంతపురం: అనంతపురం జిల్లాలో జేసీ బ్రదర్స్, ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మధ్య మాటలయుద్ధం మరోసారి మొదలైంది. విమర్శలు, ప్రతివిమర్శలతో తాడిపత్రి పాలిటిక్స్ హీటెక్కుతున్నాయి. ఇంతకీ.. ఇద్దరి మధ్య వార్‌కు కారణమేంటి?.. జేసీ బ్రదర్స్, ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మధ్య ప్రతిసారి ఏదో ఒక విషయంపై తాడిపత్రిలో అధిపత్య పోరు కొనసాగుతూనే ఉంటోంది. తాజాగా.. సాగు, తాగునీరు విషయంలో ఇద్దరి మధ్య విమర్శలు, ప్రతివిమర్శలు రాజకీయంగా ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. తాజా గా.. హెచ్‌సిఎల్ కెనాల్‌కు నీళ్లు రావడం లేదని, దాని వల్ల సాగు, తాగు నీటికి ఇబ్బంది అవుతోందని మాజీ ఎంపీ జేసీ దివాకర్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. జలవనరుల శాఖ ఎస్‌ఈని కలిసిన ఆయన.. హెచ్‌సిఎల్ కెనాల్‌కు నీళ్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. అయితే.. ఎస్‌ఈ నుంచి సరైన సమాధానం లేకపోవడంపై సీరియస్ అయ్యారు జేసీ. హెచ్‌సిఎల్ లో నీరు లేకపోతే ఇసుక అమ్ముకోవచ్చనే ఉద్దేశంతోనే ఇవ్వడంలేదని ఆరోపించారు జేసీ దివాకర్‌రెడ్డి. జేసీ దివాకర్‌రెడ్డి వ్యాఖ్యలకు ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. హెచ్ఎల్సీ కాలువకు నీళ్లు వస్తున్నాయని.. అయినా ఎస్‌ఈని కలవడం ఎందుకని ప్రశ్నించారు. జేసీ ఆరోగ్యం బాగాలేదని, ఆయన మతిస్థిమితం లేక ఏదేదో మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. తాడిపత్రి అభివృద్ధికి అడ్డుపడేది జేసీ బ్రదర్సేనని ఆరోపించారు కేతిరెడ్డి పెద్దారెడ్డి. మొత్తంగా హెచ్ఎల్సీ నీటి కేటాయింపుల వ్యవహారం.. తాడిపత్రి రాజకీయాల్లో కాకరేపింది. జేసీ దివాకర్‌రెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి మధ్య వార్ హీట్ పుట్టిస్తోంది. నీళ్లు ఇవ్వడంలేదని జేసీ ఆరోపిస్తే.. కావాలనే విమర్శలు చేస్తున్నారంటూ కేతిరెడ్డి పెద్దారెడ్డి కౌంటర్ ఇచ్చే ప్రయత్నం చేశారు. ఏదేమైనా.. హెచ్ఎ ల్‌సీ వాటర్ వార్ తాడిపత్రిలో ఎలాంటి రాజకీయ పరిణా మాలకు దారి తీస్తుందో చూడాలి.

## ఆంధ్ర వైద్య కళాశాల పైలాన్ ను ఆవిష్కరించిన ఉప రాష్ట్రపతి



విశాఖపట్నం : భారత ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కర్ ఆంధ్రా వైద్య కళాశాలకు చేరుకొని ముందుగా మొక్కలు నాటారు. అనంతరం కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన పైలాన్ ఆవిష్కరించారు. జిల్లా లో శనివారం నిర్వహించిన ఆంధ్రా వైద్య కళాశాల శత దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు రాష్ట్ర గవర్నర్ యస్.అబ్దుల్ నజీర్ పాల్గొన్నారు. వైద్యుల విరాళాలతో 20 కోట్ల రూపాయలతో నిర్మించనున్న క్లినికల్ అండ్ బయోమెడికల్ రీసెర్చ్ సెంటర్ భవనానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఆంధ్రా వైద్య కళాశాలలో ఏర్పాటు చేసిన కళాశాల ఏర్పాటైన నాటి నుండి నేటి వరకు ఉన్న పరిస్థితుల ఛాయా చిత్ర ప్రదర్శనను ఆయన తిలకించారు. అనంతరం ఏర్పాటు చేసిన ఫోటో సెషన్ లో పాల్గొన్నారు. ఈ పర్యటన కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి, రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్ నాథ్, జిల్లా ఇన్చార్జి, రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి విడదల రజని, నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జిల్లా పరిషత్ అధ్యక్షులు జె.సుభద్ర, రాజ్యసభ సభ్యులు జివిఎల్ నరసింహారావు, సియం రమేష్, పార్లమెంటు సభ్యులు బి.వి.సత్యవతి, ఎం.వి.వి. సత్యనారాయణ, వైద్య ఆరోగ్య శాఖ కమీషనర్ జె. నివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ ప్రభుత్వం కేంద్రం చేతిలో కీలుబొమ్మలా తయారయ్యింది

### సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు



ఢిల్లీ : ఏపీ ప్రభుత్వం కేంద్రం చేతిలో కీలుబొమ్మలా తయారయ్యిందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు అన్నారు. శనివారం సీపీఎం ఢిల్లీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... ''అక్టోబర్ 30 తేదీ నుంచి ఏపీలో సీపీఎం ప్రజా రక్షణ భేరి బస్సు యాత్ర ప్రారంభమవుతుంది. ఈ యాత్రలో సీపీఎం రాజకీయ విధానాన్ని ప్రజలకు చెప్పడం, ప్రజా సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం అంశాలను ప్రజలకు చెప్పే కార్యాచరణతో ప్రజా రక్షణ భేరి కార్యచరణ ఉంటుంది. కర్నూలు జిల్లా ఆదోని, శ్రీకాకుళం జిల్లా ముందస, పార్వతిపురం జిల్లా సీతం పేట నుంచి విజయవాడ వరకు బస్సు జాతాలు జరగనున్నాయి. నవంబర్ 15 తేదీ విజయవాడలో ప్రజా రక్షణ భేరి సభ నిర్వహిస్తాం. విజయవాడ సభకు సీతారాం ఏచూరి, రాఘవులు హాజరుకానున్నారు. వామపక్ష పార్టీలతో కలిసి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తాం. (మిగతా 2లో..)

## చిట్వేలి ప్రాజెక్టు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి



అన్నమయ్య జిల్లా ప్రజాపాలన ప్రతినిధి : మండల కేంద్రంలోని స్థానిక కొత్త బస్టాండ్ ఆవరణలో ఐసిడిఎస్ చిట్వేలి ప్రాజెక్టు కార్యాలయంలో శనివారం ఉదయం సిడిపిఓ రాజేశ్వరి సూపర్వైజర్స్ ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాజేశ్వరి మాట్లాడుతూ పొట్టనుండి వెలుపలికి వచ్చినవారు కాబట్టి వాల్మీకి గా రామ రామ తపస్సు చేసి మహర్షి అయ్యారని ఆ రకంగా వాల్మీకి మహర్షిగా చరిత్రలో నిలిచిపోయారు అన్నారు రాముడు జీవిత చరిత్రను రామాయణ మహా కావ్య రచన చేసి ఆదికవి అయ్యాడన్నారు శ్రీహరి పై తరతరాల భక్తి విశ్వాసాలు వాల్మీకిని మహర్షిగా మలిచాయన్నారు పాటలకు, ప్రచారానికి ఆనాడే ముడివేసిన ఘనత వాల్మీకిదేనన్నారు మనుషులు పశుత్వం వదిలి మానవత్వంతో ఎలా బతకాలో నేర్పిన మహనీయుడన్నారు ఒకటే బాణం ఒకటే మాట సూత్రాలను మానవాళికి అందించిన ఘనత వాల్మీకిదేనన్నారు ఇదే రాముని విజయ రహస్యమని ప్రయత్నిస్తే ఇది ప్రతి ఒక్కరికి సాధ్యమేనని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ గ్రేడ్ వన్ సూపర్వైజర్లు ఆర్ వసుంధరమ్మ,విజయ్ కుమారి, పిబివిశాలాక్షి, గ్రేడ్2 సూపర్వైజర్ సురేఖ రాణి, బిపిసి ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే కోడూరు వాసికి డాక్టరేట్



అన్నమయ్య జిల్లా : ప్రజాపాలన ప్రతినిధి :రైల్వే కోడూరు మండలం సి. కమ్మపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాసులు కుమారుడు మద్దిన దినేష్ కుమార్ కు బెంగళూరు గీతం విశ్వవిద్యాలయం వారు డాక్టరేట్ ప్రధానం చేసినట్లు ఆ విద్యార్థి తెలియజేశారు గణిత విభాగంలో ఆచార్యులు చిట్వేలి మండలం ఎం రాచపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ చక్రవర్తుల శివకృష్ణంరాజు ఆధ్వర్యంలో బి గ్రూప్ అనాలసిస్ ఆన్ కండక్టింగ్ ఫ్లాస్ విత్ సస్పెండెడ్ హైబ్రిడ్ నానో పార్టికల్స్ అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను అతనికి డాక్టరేట్ లభించిందని మద్దిన దినేష్ కుమార్ తెలిపారు డాక్టరేట్ పొందిన దినేష్ కుమార్ ను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అతుల్ కుమార్ గణిత విభాగాధిపతి, డాక్టర్ రోహిత్ శర్మ, డాక్టర్ చక్రవర్తుల శివ కృష్ణంరాజు, కళాశాల అధ్యాపక బృందం, సిబ్బందితోపాటు బంధుమిత్రులు గ్రామస్తులు పలువురు దినేష్ కుమార్ ను అభినందించారు దినేష్ కుమార్ మాట్లాడుతూ నేను ఈ స్థాయికి ఎదిగానంటే మా గురువుల ప్రోత్సాహం ఎంత ఉందని నాకు చదువు చెప్పిన గురువులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని వారు తెలిపారు మనం కష్టపడి చదివితే ఏదైనా సాధించవచ్చుని దానికి నేనే నిదర్శనమని నేను డాక్టరేట్ గా ఎన్నికయ్యాను అంటే మా గురువుల ప్రోత్సాహం ఎంత ఉందని డాక్టరేట్ తీసుకోవడం పట్ల చాలా సంతోషంగా ఉందని మద్దిన దినేష్ కుమార్ తెలియజేశారు.

## రాస్ కార్యాలయంలో అత్యంత వేడుకగా దసరా పూజోత్సవం



శ్రీకాళహస్తి" ప్రజాపాలన ప్రతినిధి :రాస్" కార్యాలయము నందు, రాస్ పొదుపు సంఘాల క్లస్టర్ లీడర్ల నడుమ ,అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవముగా, కనుల పండుగగా దసరా మహోత్సవాన్ని ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సీనియర్ మేనేజర్ హరికృష్ణ మాట్లాడుతూ రాస్ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా గత 43 సంవత్సరాలుగా ఎనలేని సేవలను అందిస్తోంది, ఈ సేవలు పొందుతున్న ప్రాంతాల ప్రజలందరూ ఎంతో అదృష్టవంతులని, ఇటువంటి సేవా సంస్థకి తన వంతు సహకారాన్ని శ్రీకాళహస్తిలో అందించడం ఎంతో ఆనందదాయకంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పొదుపు సంఘాల క్లస్టర్ల లీడర్లందరికీ పసుపు, కుంకుమ, ప్రసాదాలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లస్టర్ లీడర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయస్థాయిలో చెన్నైలో, చీరాల తోట కాత్యాయిని మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థుల ప్రతిభ



చీరాల, అక్టోబర్ 28, ప్రజాపాలన : ఇండియన్ యమగుచి, కరాటే భీష్మ, బ్లాక్ బెల్ట్ ఎనిమిదవ డాన్, హాన్షి టి.వి.రమణ శిక్షణలో ఆరితేరిన ,చీరాల శాస్త్రీయ సంగీత కళాకారిణి శ్రీమతి కాత్యాయని మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు చెన్నైలో చెలరేగిపోయారు. యుద్ధకళల నిలయ మైన చెన్నైలో అంతర్జాతీయ స్థాయి వేదికపై విశేష ప్రతిభ కనబరిచి, అందరినీ ఔరా అనిపించారు. అంతర్జాతీయ స్థాయి ప్రముఖుల ప్రశంస లు పొంది, చీరాల ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయి కి తీసుకువెళ్లారు. చీరాల, వేటపాలెం, పర్చూరు విద్యార్థులు, తాము నేర్చుకుంటున్న యుద్ధ కళలను, మరింత మెరుగు పరచుకొనే అధ్యయనంలో భాగంగా,ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన "ర్యు క్యూ కోబుడో షింబుకాన్ షోరిన్ ర్యు మ్యూకె న్ కాయ్ కరాటే, ఒకినవా, జపాన్ వారు,చెన్నై పట్టణంలో నిర్వహించిన "ఒకినవా ట్రెడిషనల్ వెపన్స్" ట్రైనింగ్ అండ్ పోటీల యందు, విశేష ప్రతిభను చాటి, సీనియర్ మాస్టర్స్ ప్రశంసలు పొందారు. ఏ.హనుప్రసాద్, బి.సాయికుమార్ (చీరాల), బాల సుబ్రహ్మణ్యం దేవన(వేటపాలెం), టి.వి.యస్.పి.కుమార్, జి.ధీరజ్, టి.హేమవసంత్, ఏ.పవన్ కళ్యాణ్(పర్చూరు)లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి, ముఖ్యఅతిధులుగా జపాన్ కాన్సులేట్ జనరల్, తమిళనాడు స్పోర్ట్స్ యూనివర్సిటీ ప్రిన్సిపాల్, ప్రొఫెసర్స్, జూడో లెజెండ్ మాస్టర్ రాజగోపాల్ విచ్చేశారు. ఆంధ్రప్రదేశ్, కేరళ, కర్ణాటకల నుండి మాస్టర్స్, స్టూడెంట్స్ పాల్గొన్నారు. హాన్షి టి.వి.రమణ "బో (లాంగ్ స్టిక్ )" విభాగంకి కోచ్ గా, బెల్ట్ టెస్ట్ లకు జడ్జి గా వ్యవహరించారు. హాన్షి టీ.వి.రమణ మొట్టమొదట అవిభక్త ఆంధ్ర ప్రదేశ్‌లో కోబుడో కళను ప్రారంభించారని, అనేక మంది మాస్టర్స్ కి, స్టూడెంట్స్ కి కోచ్ గా ఉన్నారని, యుద్ధ కళలలో ఆయన నైపుణ్యం, అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతి చెందిందని, నిర్వాహకులు ప్రత్యేకంగా టీవీ రమణ ను అభినందించి, ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హాన్షి టీవీ రమణ మాట్లాడుతూ, నిజమైన కళను గుర్తించి, క్లాస్ లకు అనుమతి నిచ్చిన చీరాల భాష్యం, నారాయణ స్కూల్స్ వారికి, ప్రోత్సాహం అందించిన తల్లి దండ్రులకు, అంతర్జాతీయ స్థాయి వేదికపై నుండి, హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలిపారు. తన విద్యార్థులు కరాటే, కోబుడో కళలను అభ్యాసం చేస్తూ, చెన్నై వంటి యుద్ధ కళల నిలయంలోనే, సీనియర్‌మాస్టర్స్‌చేత అభినందించబడి, తమ ప్రతిభను, ప్రత్యేకతను చాటడం తనకెంతో ఆనందంగాఉందని, యుద్ధకళలు ఆరోగ్య హేతువులని, ప్రతి ఒక్కరూ కరాటే, కోబుడో విలువను తెలుసుకోవాలని,యుద్ధకళలను నేర్చుకోవాలని హాన్షి టి.వి.రమణ పిలుపునిచ్చారు.

## రైతుల సంక్షేమమే వైసీపీ ప్రభుత్వ లక్ష్యం

**వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి**

**రైతాంగ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే, వైసీపీ ఇన్చార్జి ల కృషి ప్రశంసనీయం**



చీరాల, అక్టోబర్ 28, ప్రజాపాలన : రైతుల సంక్షేమమే లక్ష్యంగా, వారి శ్రేయస్సే ధ్యేయంగా, వైసిపి ప్రభుత్వం కృషి చేస్తుందని, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి అన్నారు. చీరాల మండలం, కావూరివారిపాలెం పంచాయతీ పరిధిలోని, వేరుశనగ పంట పొలాలను, బాపట్ల వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్స్ పరిశీలించారు. పంటనాశించు, ఆకుమచ్చ తెగులు ల్లు, పురుగు నివారణ గురించి, ఆకు పసుపు రంగుగా మారకుండా, సూక్ష్మ పోషక పదార్థాలు ఎలా వాడాలో వివరించి, వాటిని వాడే విధానం పై, రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ రమణారెడ్డి మాట్లాడుతూ, నియోజకవర్గ పరిధిలో రైతులు ఏ చిన్నపాటి ఇబ్బందులు పడుతున్నారని తెలిసినా, ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణమూర్తి, వైసీపీ ఇన్చార్జ్ కరణం వెంకటేష్ లు స్పందించే తీరు మెచ్చుకోకుండా ఉండలేక పోతున్నామన్నారు. పంటకు తెగులు పట్టిందని తెలిసినా, సత్వరమే సంబంధిత అధికారులతో, వ్యవసాయ శాస్త్రవేత్తలతో మాట్లాడి, వాటిని పరిశీలించి, పరిష్కార మార్గాల ను సూచించాలని, ఎమ్మెల్యే, వైసిపి ఇన్చార్జిల చూపే శ్రద్ధ ప్రశంసనీయమన్నారు. కార్యక్రమంలో ప్రొఫెసర్స్ మాధవ్, ఉషారాణి, కిరణ్, రవి ప్రకాష్, చీరాల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## విద్య అనేది ఉన్నత స్థితికి చేరడానికి ఆయుధం: ప్రొఫెసర్ డాక్టర్.మూర్తి



వేటపాలెం, అక్టోబర్ 28, ప్రజాపాలన : విద్య అనేది ఉన్నత స్థితికి చేరేందుకు, జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగేందుకు ఒక ఆయుధమని, విజ్ఞాన్ ఇంజనీరింగ్ కాలేజ్ ప్రొఫెసర్ డాక్టర్ మూర్తి అన్నారు. వేటపాలెంలోని జీవీకేసీ ఎయిమ్ ఫర్ సేవ బాలుర వసతిగృహాన్ని, పట్టభద్రుల సంఘం సభ్యులతో కలిసి, విజ్ఞాన్ ఇంజనీరింగ్ కాలేజీ ప్రొఫెసర్ డాక్టర్ మూర్తి సందర్శించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ డాక్టర్ మూర్తి మాట్లాడుతూ, విద్యతో ఉన్నత స్థాయికి ఎదగవచ్చు, అదేవిధంగా పేదరికంలో పుట్టటం నీ తప్పు కాదు, పేదరికంలోనే చనిపోవటం తప్పుఅని, దీనికిగాను విద్యని అభ్యసించి, దానిని నీ ఎదుగుదలకు ఒక ఆయుధంగా మలుచుకోవడం నీ బాధ్యత అని, విద్యార్థులను చైతన్య పరుస్తూ, పిలుపు నిచ్చారు. సంఘం వారు చెప్పిన దానికంటే కూడా, ఎక్కువగా మెరుగైన వసతులు ఏర్పాటు చేయడం విద్యార్థుల అదృష్టం అని, వసతి గృహ నిర్వాహకులను అభినందించారు.వసతి గృహంలో ఉన్న వసతులను పరిశీలిస్తూ, డార్మిటర్ కు వెళ్లే మెట్లకు రైలింగ్ లేకుండా ఉండటం గమనించి, వెంటనే స్పందించి, రైలింగ్ ఏర్పాటునిమిత్తం, అప్పటికప్పుడే 10వేల రూపాయల విరాళాన్ని, దాతృత్వంతో డాక్టర్ మూర్తి అందజే శారు. ఈ సందర్భంగా పట్టభద్రుల సంఘం అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు మాట్లాడుతూ, ఎప్పుడూ బిజీగా ఉండే ప్రొఫెసర్ డాక్టర్ మూర్తి, కోరగానే వెంటనే పెద్ద మనసుతో, అత్యంత విలువైన తన సమయాన్ని కేటాయించి, వసతి గృహానికి విచ్చేసి, పిల్లలకు విద్యపై ఉండవ లసిన శ్రద్ధ, ఆవశ్యకత గురించి చక్కగా తెలియజేశారని ప్రశంసించారు.వసతి గృహం రైలింగుకు, దాతృత్వంతో ఆర్థిక సహకారం అందించినందుకు, స్వామి దయానంద ఆశ్రమం తరపున, డాక్టర్ మూర్తి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో వసతిగృహం ప్రేరక్ సుబ్రహ్మణ్యం, లక్ష్మి , మౌనిక, పట్టభద్రుల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రమాదానికి గురైన కారు అతివేగమే దానికి కారణం"



పామర్రు, ప్రజాపాలన ప్రతినిధి :బందరు నుంచి విజయవాడ వెళుతున్నటువంటి కారు మార్గం మధ్యలో ఉన్నటువంటి గోపవానిపురంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. %ఋూ07ఖీూ%7918 అనే నంబరు గల కారు (మారుతి సుజుకి) డ్రైవర్ అధిక వేగంతో వెళుతూ రోడ్డు డివైడర్ ను గట్టిగా ఢీకొట్టడంతో కారు అదుపు తప్పి ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో కారు లోపల కేవలం డ్రైవర్ మరియు అతని భార్య ఇద్దరు మాత్రమే ఉన్నారు.డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడ్డారు.భార్య కొంచెం భయాందోళనకు గురికావడం స్పృహ తప్పిందంతో హుటాహుటిన ఆమెను దగ్గరలో ఉన్నటువంటి హెల్ప్ హాస్పటల్లో చేర్పించారు.ప్రస్తుతం ఆమె పరిస్థితి నిలకడగానే ఉంది. ప్రమాదం ఘటన స్థలానికి 108 వాహనము మరియు నేషనల్ హైవే వారి అంబులెన్స్ వచ్చాయి. పమిడిముక్కల పోలీస్ స్టేషన్ సిబ్బంది వచ్చి రోడ్డు మధ్యలో ఉన్నటువంటి ప్రమాదానికి గురైనటువంటి వాహనాన్ని ,అక్కడ ఉన్నటువంటి వారి సహాయం తీసుకుని ఓ పక్కకు నెట్టడం జరిగింది.

## ఏపీ ప్రభుత్వం కేంద్రం చేతిలో కీలుబొమ్మలా తయారయ్యింది

(మొదటి పేజీ తరువాయి)

10 సంవత్సరాల్లో కేంద్రం ఏపీకి సంబంధించిన ఒక్క సమస్యను కూడా పరిష్కరించలేదు. ప్రత్యేక హామీలు, విశాఖ, కడప ఉక్కు పరిశ్రమల అంశాలను కేంద్రం పట్టించుకోలేదు. ఏపీకి కేంద్రం తీరని అన్యాయం చేస్తుంది. కేంద్రం అన్యాయం చేస్తుంటే రాష్ట్రంలో రాజకీయపార్టీలు మాట్లాడకపోవడం దురదఅష్టకరం. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఎందుకు ఎన్డీఏలో ఉన్నాడో చెప్పాలి. ఏపీకి ఏం చేసింది అని ఇంకా ఎన్డీఏలో పవన్ కళ్యాణ్ ఉంటున్నారు. బీజేపీ ఎన్డీఏను ఎందుకు పవన్ కళ్యాణ్ మోస్తున్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయని బీజేపీతో ఎందుకు చేతులు కలుపుతున్నారు. తెలుగువారి ఆత్మ గౌరవాన్ని కాపడతారా బీజేపీ ముందు మోకరిల్లుతారా తేల్చుకోవాలి. అవినీతిని నిర్మూలించాలన్న ఆలోచన చిత్తశుద్ధి కేంద్రానికి లేదు. చంద్రబాబు అక్రమ అరెస్టను ఖండించాం. కేంద్ర ప్రభుత్వం అరెస్ట్ విషయంలో నాటకం ఆడుతుంది. బీజేపీ వల్ల ప్రజాస్వామ్య హక్కులు హరించబడుతున్నాయి. బీజేపీని ఆదర్శంగా తీసుకుని వైసీపీ హక్కులను హరిస్తుంది. వైసీపీ సామాజిక న్యాయం పాటించడం లేదు. ఏపీలో దళితులపై దాడులు జరుగుతున్నాయి. సామాజిక న్యాయం గురించి మాట్లాడే అర్హత వైసీపీకి లేదు" అని వి శ్రీనివాసరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ప్రజా సంక్షేమమే పరమావధి: రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ మల్లాది విష్ణు



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : ప్రజా సంక్షేమమే పరమావధిగా సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అహర్నిశలు పనిచేస్తోందని ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. శనివారం 01 వ డివిజన్ 001 వ వార్డు సచివాలయం పరిధిలో డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, స్థానిక కార్పొరేటర్ ఉద్దంటి సునీతతో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. షిరిడీ సాయి నగర్లో విస్తృతంగా పర్యటించి 212 గడపలను సందర్శించారు. ప్రభుత్వ పథకాల అమలు తీరుతో పాటు స్థానిక సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రజల ముందుకు వచ్చినట్లు వెల్లడించారు. ఈ ప్రాంతం విస్తరిస్తున్న తరుణంలో పెరుగుతున్న గృహ సముదాయాలకు అనుగుణంగా కార్మెల్ నగర్లో ఒక మోడల్ సబ్ స్టేషన్ నిర్మించే దిశగా ఆలోచన చేస్తున్నట్లు మల్లాది విష్ణు తెలిపారు. గుణదల పరిసర ప్రాంత ప్రజల త్రాగునీటి అవసరాల నిమిత్తం టీచర్స్ కాలనీలో ఒక ఓవర్ హెడ్ ట్యాంక్ ను కూడా నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. అలాగే ఎవరెన్ని అవాంతరాలు సృష్టించినా గుణదల ఆర్వోబీని పూర్తి చేయాలనే కృతనిశ్చయంతో ఈ ప్రభుత్వం పనిచేస్తున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. ఏలూరు రోడ్డు నుంచి వచ్చే ఏ వాహనమైనా నేరుగా ఇన్నర్ రింగ్ రోడ్డులో కలిసే విధంగా వంతెనల నిర్మాణాలను పూర్తిచేస్తామని తెలియజేశారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో సామాజిక సాధికారత రాష్ట్రమంతటా ప్రతిధ్వనిస్తోందని మల్లాది విష్ణు అన్నారు. ప్రజల ఆర్థిక, సామాజిక పరిస్థితులను మెరుగుపరిచేందుకు గత నాలుగున్నరేళ్లలో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల పట్ల ప్రతిఒక్కరూ సంతోషంగా ఉన్నారన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు సత్ఫలితాలను ఇచ్చాయన్నారు. చంద్రబాబు హయాంలో రాష్ట్రంలో అన్నీ కుంభకోణాలే తప్ప ఏ ఒక్క వర్గానికీ మేలు చేకూరలేదని మల్లాది విష్ణు విమర్శించారు. కానీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత రూ. 2.83 లక్షల కోట్లు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో బటన్ నొక్కి జమ చేసినట్లు వివరించారు. చేసిన అభివృద్ధి, అందించిన సంక్షేమం ప్రతీ ఒక్కరికీ వివరించడమే బస్సు యాత్ర ఉద్దేశమని.. సీఎం జగన్మోహన్ రెడ్డి నాయకత్వం ఈ రాష్ట్రానికి అవసరమని ఉద్ఘాటించారు. కార్యక్రమంలో నాయకులు కొండా మహేశ్వరరెడ్డి, ఆళ్ల ప్రసాద్ రెడ్డి, ఉద్దంటి సురేష్, బండి వేణు, మండాది వెంకట్రావు, తుంగం ఝాన్సీ, చంటి, నాగరాజు, అన్ని శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యవస్థలను మేనేజ్ చేసారు... చంద్రబాబును అరెస్టు చేసారు

రాజమండ్రి:ప్రజాపాలన ప్రతినిధి : చంద్రబాబు ఏ తప్పు చేయకపోయినా బంధించి 50 రోజులు అయ్యింది. గతంలో రాజకీయ కక్షలుండేవి, ఇప్పుడు వ్యక్తిగత కక్షసాధింపు ఏపీలో కనిపిస్తున్నాయని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. శనివారం అయన రాజమండ్రి జైలులో వున్న చంద్రబాబును కలిసిన తరువాత మీడియాతో మాట్లాడారు. వైసిపి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు చంద్రబాబును చావు కోసం, చంపేయడం కోసం చూస్తున్నారు. కేసుకు ఎలాంటి సంబంధం లేని మా తల్లిని కూడా జైలుకు పంపిస్తామని వైసిపి మహిళా మంత్రి చెబుతున్నారు. చంద్రబాబును అరెస్టు చేసి 50 రోజుల్లో ఏం పీకారని అన్నారు. ఒక కొత్త ఆధారమైన ప్రజల ముందు పెట్టారా? స్కిల్ కేసులో గానీ, ఇన్నరింగ్ రోడ్, ఫైబర్ గ్రిడ్ కేసుల్లో ఎక్కడైన నగదు వచ్చిందని ఒక్క ఆధారమైన బయటపెట్టిందా ప్రజలు ఆలోచించాలి. పార్టీ అకౌంట్ కూడా ఒక్క రూపాయి రాలేదు. ఒక్క సెంటర్ కూడా మూయలేదని స్కిల్ డవల్మెంట్ కార్పొరేషన్ అజయ్ రెడ్డి చెప్పారు. మొదటి రోజు నుండి చెబుతున్నాం చంద్రబాబు ఏ తప్పు చేయలేదు. మా అకౌంట్స్ కూడా పదేళ్లుగా ప్రజల ముందు పెట్టాం. మీకు దమ్ము, దైర్యం ఉంటే ఆధారాలు ప్రజల ముందు పెట్టండి. మా తల్లి నిజం గెలవాలని ప్రజల్లోకి వెళ్తే అరెస్టు చేస్తామని మహిళా మంత్రి అంటుంటే ఇది వ్యక్తిగత కక్షేకదా అని నిలదీసారు. స్కిల్ డవల్మెంట్ కేసులో చంద్రబాబుకు గానీ, మా కుటుంబ సభ్యులుగానీ ఎలాంటి సంబంధం లేదు. సైకో జగన్ వ్యవస్థలను మ్యానేజ్ చేసి చంద్రబాబు అరెస్టు చెసారు. చంద్రబాబు బరువు తగ్గారు, 72 ఉండేవారు, 66కి తగ్గారు, ప్రభుత్వం ఒక కిలో గ్రాం తగ్గారని చెబుతున్నారు. చంద్రబాబుకు ఒక హార్ట్ కండీషన్ ఉంది, అది వైద్యులకు తెలుసని అయన అన్నారు.

# కాలుష్య కాసారాల నుంచి జలశాయయాలు

తిరుపతి, :ప్రజాపాలన ప్రతినిధి :నిర్లక్ష్యానికి నిలయాలుగా.. అపరిశుభ్రతకు ఆలవాలంగా.. కాలుష్యపు కాసారాలుగా మారిన పట్టణాల్లోని చెరువులకు రాష్ట్ర ప్రభుత్వం కొత్తరూపు తీసుకొస్తోంది. ప్రజలకు ఆహ్లాదాన్ని పంచేలా చూడముచ్చటగా అభివృద్ధి చేస్తోంది. పార్క్ వాతావరణం, గట్లపై వాకింగ్ ట్రాక్‌ల నిర్మాణం, చుట్టూ రక్షణ కంచె, ఓపెన్ జిమ్, పిల్లలకు ప్లే స్టేషన్ వంటి సౌకర్యాలను ఏర్పాటుచేస్తోంది.వరద నీరు సరైన మార్గంలో అందులోకిచేరేలా, నిండిన తర్వాత ఎలాంటి ఆటంకం లేకుండా బయటకు వెళ్లేలా తీర్చిదిద్దుతున్నారు. ముఖ్యంగా మురుగునీరు వాటిల్లోకి చేరకుండా అడ్డుకట్ట వేస్తున్నారు. మొదటి దశలో 101 జలాశయాలను,రెండో దశలో మరో 95 చెరువులను సుందరీకరించే పనిని ఏపీ అర్బన్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ (ఏపీయూజీబీసీ) ఇప్పటికే చేపట్టింది. రాష్ట్రంలోని చెరువులను పునరుద్ధరించి, తిరిగి వాటినివినియోగంలోకి తీసుకు రావాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రంలోని 123 పట్టణ స్థానిక సంస్థల్లో (యూఎల్బీలు?అర్బన్ లోకల్ బాడీలు) 196చెరువులను ప్రజలకు ఆహ్లాదాన్ని పంచేలా అభివృద్ధి చేస్తోంది. ఇందుకోసం రూ.522 కోట్లను వెచ్చిస్తోంది.మొదటి దశలోని 101 జలాశయాల్లో ఇప్పటికే 50 చెరువుల్లో సుందరీకరణ పనులు దాదాపుపూర్తిచేశారు. ఆయా పనులకు అవసరమైన ప్రణాళికను పురపాలక శాఖ రూపొందించి, ఇప్పటికే అమలుచేస్తోంది. ఈ నవంబర్ నాటికి అందుబాటులోకి తీసుకొస్తోంది. మొదటి దశలోని చెరువుల్లో సగంచెరువుల పనులు పూర్తిగా, మిగతావి దాదాపు 80 శాతం పూర్తయ్యాయి. వరదలు వచ్చినప్పుడల్లా పట్టణాల్లో వీధులు నీటమునగడం పరిపాటిగా మారి, ప్రజా జీవనానికి తీవ్ర అంతరాయం కలుగుతోంది.ఈ నేపథ్యంలో.. కేంద్ర ప్రభుత్వం సైతం పట్టణాల్లోని చెరువులను అమృత్ 2.0 పథకంలో అభివృద్ధి చేస్తోంది. ఇదే క్రమంలో ఏపీలోని పట్టణ జలాశయాలకు సైతం రాష్ట్ర ప్రభుత్వం కొత్తరూపు తీసుకొచ్చేందుకు నడుంబిగించింది. మొదటి దశలోని 101 చెరువులను రూ.189.07 కోట్లతోను, రెండో దశలో 95 చెరువులకు రూ.332.97 కోట్లతోను సర్వాంగ సుందరంగాతీర్చిదిద్దుతున్నారు. ఈ ప్రాజెక్టులో చెరువులను వినియోగంలోకి తీసుకొచి?చ, వరద నీరు సరైన మార్గంలో అందులోకి చేరేలా, నిండిన తర్వాత ఎలాంటి ఆటంకం లేకుండా బయటకు వెళ్లేలా చెరువులనుఅభివృద్ధి చేస్తున్నారు. ప్రధానంగా వర్షపు నీరు తప్ప మురుగునీరు చెరువుల్లోకి చేరకుండా చర్యలు తీసుకుంటున్నారు.ఇప్పటికే వాటిల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి, మురుగును శుద్ధి చేసి నీటినిస్వచ్ఛంగా మారుస్తున్నారు. జలాశయాల గట్లను రాళ్లతో పటిష్టం చేసి గట్లపై మొక్కలు నాటుతున్నారు. దీనివల్ల వరదలు సంభవించినప్పుడు ఆయా పట్టణాలకు ఈ చెరువులు సహజ రక్షణ వలయాలుగానిలుస్తాయని నిపుణులు చెబుతున్నారు. గుంటూరు మున్సిపాలిటీలోని అంకిరెడ్డిపాలెం చెరువు. దాదాపు 12 ఎకరాలకు పైగా ఉన్న ఈ చెరువు ముప్పై ఏళ్ల క్రితం వరకు తాగునీటిని అందించింది. ఆతర్వాత ఎవరూ పట్టించుకోకపోవడంతో మురుగునీరు, జారిపోయిన గట్లు, ముళ్ల చెట్లతో నిండిపోయింది. దీనినిప్పుడు ఏపీ అర్బన్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ కొత్తగా తీర్చిదిద్దుతోంది. పటిష్టమైనగట్లు, సెంట్రల్ లైటింగ్, వాకింగ్ ట్రాక్ నిర్మాణంతో సందర్శకులకు నిలయమైంది. పక్కనే ఓపెన్ జిమ్, పిల్లలకు ప్లే స్టేషన్ సైతం ఏర్పాటుచేస్తున్నారు. వచ్చేనెలలో అందుబాటులోకి తీసుకొస్తున్నారు. మురుగుతో నిండిపోయిన జలాశయాలను శుద్ధి చేస్తారు. గట్లను పటిష్టం చేయడం, వీలైనంత ఎక్కువగా పచ్చదనాన్ని అభివృద్ధి చేసి ప్రజలకు ఆహ్లాదాన్ని పంచే పార్కుల్లా తీర్చిదిద్దుతారు. గట్లపై వాకింగ్‌ట్రాక్‌ల నిర్మాణం, చుట్టూ రక్షణ కంచె ఏర్పాటుచేస్తారు. ఓపెన్ జిమ్, పిల్లలకు ప్లే స్టేషన్ వంటి సౌకర్యాలను కలి?వస్తారు. ఆక్రమణలు జరగకుండా చుట్టూ రక్షణగా ఇనుప కంచె వేస్తున్నారు.

## ప్రత్యేక రైలులో అమృత కలశ యాత్ర

ఏలూరు : ప్రజాపాలన ప్రతినిధి :మేరీ మిట్టి మేరీ దేష్ కార్యక్రమంలో భాగంగా అమృత కలశ యాత్ర ను ఏలూరు జిల్లా నుండి శనివారం 29 మంది వాలంటీర్లతో దేశ రాజధాని ఢిల్లీ పయనమైనట్టు జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ తెలిపారు. ఈ సందర్బంగా డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్ మాట్లాడుతూ ప్రాణాలను పణంగా పెట్టి దేశ స్వతంత్రం కోసం పోరాడిన అమర వీరుల త్యాగాలను, స్ఫూర్తిని స్మరించుకుంటూ భావి తరాల వారిలో దేశభక్తి పెంపొందించడానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపు నందుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమమే మేరీ మట్టి మేరీ దేష్ అన్నారు. జిల్లా లో 547 గ్రామ పంచాయతీల నుండి సేకరించిన మట్టితో మండలాల వారీగా ఏర్పాటు చేసిన కలశతో విజయవాడ నుంచి ప్రత్యేక ట్రైనులో వాలంటీర్లు ఈ నెల అక్టోబర్ 29న ఢిల్లీ చేరుకొనున్నారని అన్నారు. ఢిల్లీలో ఈ నెల అక్టోబర్ 30, 31 న దేశభక్తిని చాటుతూ రెండు రోజులు జరిగే కార్యక్రమాలలో మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి అనేక మంది వాలంటీర్స్ అన్ని గ్రామాల నుంచి సేకరించిన మట్టి కలశలతో పాల్గొననున్నారని విశ్వనాథ్ చెప్పారు. దానిలో భాగంగా ఏలూరు జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశాల మేరకు ఏలూరు జిల్లా నుంచి 36 మంది మేరీ మిట్టి మేరీ దేష్ కార్యక్రమంలో పాల్గొనడానికి ఢిల్లీ బయలు దేరారని డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్ తెలిపారు. ఈకార్యక్రమం విజయవంతం కావడానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని చెప్పారు, జిల్లా నుంచి బాషా సాంస్కృతిక శాఖ, యువజన శాఖ, పంచాయతీ రాజ్ శాఖ లు సమన్వయంతో అమృత కలశ యాత్ర చేపట్టడం జరిగిందన్నారు. జిల్లా గ్రామ పంచాయతీ వనరుల కేంద్రం నుంచి ప్రారంభమైన ఈ అమృత కలశ యాత్ర రధాన్ని జిల్లా రెవిన్యూ అధికారి శ్రీ ఎం వెంకటేశ్వర్లు జండా ఊపి ప్రారంభించారు. సందర్బంగా దేశ అభివృద్ధి కోసం ప్రతి పౌరులు కృషి చేయాలని మాతృభూమి రుణం తీర్చుకోవడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉండాలని డిఆర్ఓ శ్రీ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. కార్యక్రమానికి సమన్వయ కర్తలుగా జిల్లా యువజన అధికారి కిషోర్, సెట్వెల్ సీఈఓ మహారాజ్ వ్యవహరించగా అమృత కలశ యాత్రలో డిపిఆర్సీ, సెట్వెల్, యువజన కేంద్రం, జిల్లా ప్రజా పరిషత్, జిల్లా పంచాయతీ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## మానవజాతికి సన్మార్గాన్ని చూపిన మహనీయుడు వాల్మీకి మహర్షి

**వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించిన టిడిపి నేతలు**

ఎమ్మిగనూరు:ప్రజాపాలన ప్రతినిధి :టిడిపి నేతలు ఎమ్మిగనూరు పట్టణంలో... ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా టిడిపి నేతలు వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు చేశారు. అనంతరం నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా టిడిపి నేతలు మాట్లాడుతూ... రామాయణాన్ని మధుర కావ్యంగా మలచి మానవజాతికి సన్మార్గాన్ని నిర్దేశించిన మహనీయుడని కొనియాడారు. వయోజన విద్యతో దేనినైనా సాధించవచ్చు అని చాటి చెప్పిన గొప్ప దార్శనికుడు వాల్మీకి మహర్షి అని పేర్కొన్నారు. వాల్మీకుల కోరిక మేరకు నియోజకవర్గ కేంద్రంలో.. వాల్మీకి మహర్షి కాంస్య విగ్రహాన్ని ప్రతిష్టించేందుకు కేంద్రమంత్రిగా ఉన్న సమయంలో కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి గారు సంకల్పించి సహకరించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎమ్మిగనూరు నియోజకవర్గంలో వాల్మీకులకు సంక్షేమ భవనం లేకపోవడం విచారకరమన్నారు. జగన్ సర్కారు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలను ఓటు బ్యాంకుగా వాడుకొని గాలికి వదిలేస్తున్నారని ఆవేదన చెందారు. వాల్మీకులకు రాజకీయంగా ,సామాజికంగా , ఆర్థికంగా అభివృద్ధి చేయడంలో తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో... టిడిపి నేతలు కదిరికోట ఆదెన్న, మాజీ జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ జి. అల్తాఫ్, ఆం.ప్ర. రాష్ట్ర సగర (ఉప్పర)ఫెడరేషన్ మాజీ డైరెక్టర్ ఉప్పర ఆంజనేయులు, నందవరం మండలం టిడిపి నాయకులు ముగతి వీరారెడ్డి, ఎమ్మిగనూరు మండలం టిడిపి నాయకులు కె. తిమ్మాపురం బోయ కురుమన్న, బోయ చిన్న హనుమంతు, కురువ వీరేష్, మాసుమాన్ దొడ్డి బోయ శ్రీనివాసులు, గుడికల్ కోలంట్ల బోయ నాగరాజు, బోయ నడువులయ్య, పట్టణ టిడిపి ముస్లిం మైనార్టీ నాయకులు కె. యం.డి. అబ్దుల్ జబ్బర్, ఆఫ్గాన్ వలిభాష, టిడిపి ఎస్సీ సెల్ నాయకులు రోజా ఆర్ట్స్ ఉసేని, దర్జీ మోషన్న, యస్. సాల్మన్, వివిధ సంఘాల వాల్మీకి నేతలు, వాల్మీకి విగ్రహ నిర్మాణ కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బస్ డ్రైవర్ పై దాడి ఘటన

**వివిధ సెక్షన్ల క్రింద కేసులు నమోదు.**

నెల్లూరు: ప్రజాపాలన ప్రతినిధి :కావలి వద్ద కొందరు అనుమానిత వ్యక్తులు ఆర్టీసీ బస్సు డ్రైవర్ పై దాడి చేయడాన్ని సంస్థ ఎం.డి. సిహెచ్. ద్వారకా తిరుమలరావు తీవ్రంగా ఖండించారు. అనుచితంగా ప్రవర్తించిన వ్యక్తులుపై చట్ట పరంగా కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. బెంగుళూరు నుండి విజయవాడ వస్తున్న సూపర్ లగ్జరీ బస్సు డ్రైవర్ బి.ఆర్.సింగ్ పై టీఎన్ 9 సి 1612 నంబర్ గల కారు డ్రైవర్, కారులో వ్యక్తులు భౌతికంగా దాడి చేసారని అయన అన్నారు. దాడికి దిగిన వ్యక్తులపై కావలి పోలీసులు కేసు నమోదు చేసారు. నిందితుల కోసం గాలిస్తున్నట్లు తెలిపిన కావలి పోలీసులు, అరెస్ట్ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ప్రజల మద్య విధులు నిర్వహించే ఆర్టీసి కార్మికుల పట్ల దౌర్జన్యం చేస్తే తీవ్రమైన కఠిన చర్యలు చట్ట పరంగా తీసుకుంటామని ఆర్టీసీ ఎం.డి. సిహెచ్. ద్వారకా తిరుమలరావు హెచ్చరించారు.

## అదుపు తప్పిన ఆర్టీసీ బస్సు

**బస్సు షెల్టర్ ను ఢీకొని ఆగిన వైనం.. ప్రయాణికులు క్షేమం**

బుట్టాయిగూడెం:ప్రజాపాలన ప్రతినిధి :ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం శివాలయం వద్ద బస్సు షెల్టర్ లోకి ఆర్టీసీ బస్సు దూసుకెళ్లింది. జంగారెడ్డిగూడెం నుండి దొరమామిడి వెళుతున్న ఆర్టీసీ బస్సు ఒకసారిగా బ్రేక్ ఫెయిల్ అవ్వడంతో డ్రైవర్ అప్రమత్తమైయాడు. బస్సును ప్రమాదం జరగకుండా మరోవైపుకు మళ్ళించడంతో బస్సు షెల్టర్ తగిలి బస్యసు ఆగిపోయింది. దాంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. అదే బస్సు వేరే వైపుకి వెళ్లి ఉంటే పెను ప్రమాదం జరిగి ఉండేదని డ్రైవర్ అప్రమత్తమయ్యి బస్సును ఇటు పైపుకు మళ్లించడంతో ప్రమాదం తప్పిందని స్థానికులు అంటున్నారు. ఈ ఘటనలో ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదు. జంగారెడ్డిగూడెం ఆర్టీసీ డిపో నుండి వెళ్లే ప్రతి బస్సు ఫిట్నెస్ లేకపోవడమే ప్రమాదాలు, జరుగుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు..

# ప్రవీణ్ ప్రకాష్ పై టీచర్లు గుర్రు



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి : :ఆకస్మిక తనిఖీలతో ఉపాధ్యాయుల గుండెల్లో రైళ్ల పరిగెత్తిస్తున్న ఓ ఐఏఎస్ అధికారి వ్యవహారం ఇప్పుడు ఏపీలోని ఉపాధ్యాయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. విధి నిర్వహణలో నిక్కచ్చిగా ఉంటాననిచెప్పుకునే సదరు అధికారి కొంతకాలంగా విద్యాశాఖను ప్రక్షాళన చేసే ప్రయత్నం చేస్తున్నారు. తరచూ పాఠశాలల్ని తనిఖీ చేస్తున్నారు.ఏకంగా విద్యార్థుల ఇళ్లకు వెళ్లి నోట్‌బుక్స్ తనిఖీ చేస్తున్నారు.ఉపాధ్యాయులు పాఠాలు ఎలా చెబుతున్నారో వాకబు చేస్తున్నారు. పనితీరులో వెనుకబడిన వారికి తాఖీదులు ఇస్తున్నారు. అధికారి దూకుడుతో మొదట్లో ఒకరిద్దరి బీపీలు పెంచుకుని ఆస్పత్రులపాలయ్యారు. ఇటీవలి కాలంలో స్పీడ్ కాస్త తగ్గించినా ఆ ధోరణి మాత్రం అలాగే కొనసాగుతోందని ప్రచారం జరుగుతోంది. ఉపాధ్యాయులకు మోటివేషన్ పేరుతో సదరు అధికారి ప్రసంగాలకు సంబంధించిన యూట్యూబ్ లింకుల్ని ఉపాధ్యాయులకు పంపి వాటి మీద ప్రశ్నలు వేస్తుంటారని ఉపాధ్యాయులు చెబుతున్నారు.ఏపీ ప్రభుత్వం విద్యా రంగంలో వినూత్న సంస్కరణలు ప్రవేశపెడుతోంది. వీటి ఫలితాలుకనిపించడానికి మరికొన్నేళ్ల సమయం పట్టొచ్చు. పాఠశాలల్లో సిబిఎస్ఇ సిలబస్‌తో పాటు ఇటీవల ఐబి బోధనకు కూడా శ్రీకారం చుట్టింది. ప్రభుత్వ పాఠశాలల్లో టోఫెల్ శిక్షణ కూడా ఇస్తోంది. నాడు నేడుద్వారా పాఠశాలల మరమ్మతులకు వేల కోట్ల రుపాయలు వెచ్చిస్తోంది. విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులను ప్రభుత్వం చేపడుతోంది. అదే సమయంలో ప్రభుత్వం ఎంత ఖర్చు చేసినా ప్రైవేట్ స్కూళ్లతోసమానంగా ఫలితాలు రాకపోవడానికి ఉపాధ్యాయులే కారణమనే భావన కొందరు అధికారుల్లో ఉంది.దీంతో బోధనా విధానంలో కూడా సంస్కరణలు చేపట్టింది. విద్యాశాఖలో సంస్కరణల అమలు తీరునుపరిశీలించేందుకు విద్యాశాఖ ఉన్నతాధికారి తరచూ పాఠశాలల్ని తనిఖీ చేస్తున్నారు. విద్యాబోధన మొదలుకుని, నోట్ పుస్తకాల కరెక్షన్ వరకు ప్రతి అంశాన్ని పరిశీలిస్తున్నారు. స్కూళ్లలో చదువుతున్నవిద్యార్థులు, సదుపాయాలు, నాడునేడు పథకం అమలు తదితర అంశాల ఆధారంగా ప్రతి మండలంలో ప్రతి వారం తనిఖీలు చేపడుతున్నారు. ఇదంతా చూడ్డానికి బాగానే ఉన్నా పాఠశాలలను తనిఖీ చేసేక్రమంలో సదరు అధికారి అందరి ముందు టీచర్లను చులకన చేయడం, సస్పెండ్ చేస్తా, షోకాజ్ ఇస్తానని బెదిరించడంపై ఉపాధ్యాయుల్లో అసంతృప్తి బాగా పెరిగిపోయింది. ఇటీవల విజయవాడలో సమ్మెటివ్1 పరీక్ష పత్రాల మూల్యాంకనం దసరా సెలవులకు ముందే పూర్తి చేయకపోవడంతో కొందరు అధ్యాపకులకు షోకాజ్ జారీ చేయడం ఉపాధ్యాయుల్లో చర్చగా మారింది.విజయవాడ మొగల్రాజపురంలో ఉన్నహై స్కూల్లో సమ్మెటివ్1 పరీక్ష పేపర్లు దిద్దలేదని ముగ్గురి ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని ఐఏఎస్ అధికారి ఆదేశించారు. విజయవాడ నగరంలో అడ్మిషన్లకు బాగా డిమాండ్ ఉన్న మునిసిపల్ స్కూళ్లలో అది కూడా ఒకటి. ఉపాధ్యాయులు సంజాయిషీ ఇచ్చుకునే అవకాశం లేకపోవడంతో పాఠాలు చెప్పడం కంటే ఇంట్లో ప్రశాంతంగా ఉండటం మేలని మిన్నకుండిపోయారని ఉపాధ్యాయ వర్గాల్లోప్రచారం జరుగుతోంది. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులపై నిరంతరం ఒత్తిడికి గురి చేసేలా సాగుతున్న వ్యవహారం ఉపాధ్యాయ వర్గాల్లో చర్చగా మారింది.దసరా సెలవులకు ముందే పరీక్షా పత్రాలమూల్యాంకనం చేసి ఆన్‌లైన్ అప్డేట్ చేయనందుకు ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేసినట్టు చెబుతున్నారు. ఇతర పనుల ఒత్తిడి వల్ల పూర్తి చేయులేకపోయామని వివరణ ఇచ్చేందుకు ప్రయత్నించినాసదరు అధికారి ఆగ్రహం వ్యక్తం చేయడంతో ఉపాధ్యాయులు మిన్నకుండిపోయినట్టు తెలుస్తోంది.

# 29 నుంచి టీడీపీ, జనసేన జిల్లా సమావేశాలు

ఒంగోలు, ప్రజాపాలన ప్రతినిధి :జనసేన, టీడీపీ పొత్తు ఖరారయింది. భవిష్యత్ కార్యాచరణ కూడా ఖరారయింది. రెండు పార్టీల క్యాడర్ కలసి పోరాటం చేయాలని సమన్వయ కమిటీ సమావేశంలో నిర్ణయించారు రాష్ట్ర స్థాయిలో ఏకమైననేతలు ఇక జిల్లా స్థాయి నేతలను కూడా సమన్వయం చేసుకోవాలని సూచించారు. పాత జిల్లాల స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసుకుని రెండు పార్టీల ఉమ్మడి పోరాటంపై చర్చించాలని టీడీపీ యువనేతనారా లోకేష్ పిలుపు నిచ్చారు. ఈ నెల 29 నుంచి జిల్లా స్థాయి సమావేశాలు జరగనున్నాయి. జిల్లాల్లో పరిస్థితులను బట్టి నేతలు జనసేన నేతలతో చర్చలు జరిపి ప్రభుత్వంపై పోరాటానికి కార్యక్రమాలుసిద్ధం చేసుకోవాలన్నది ఈ పిలుపు లక్ష్యంగా కనపడుతుంది. అయితే సీట్ల పంపకంలో మాత్రం ఇంకా స్పష్టత రాలేదు. ఎవరు ఏ సీట్లలో పోటీ చేస్తారన్న దానిపై ఇంత వరకూ క్లారిటీ రాలేదు. ఇటు జనసేననుంచి అటు టీడీపీ నుంచి కూడా నేతలు కొంత టెన్షన్ కు గురవుతున్నారు. అధినేతల మనసులో మాటను మాత్రం బయట పెట్టడం లేదు. కొన్ని స్థానాల్లో మాత్రం క్లారిటీ వస్తుండటం, అక్కడ పార్టీ నేతలురాజీనామా చేస్తుండటంతో ఇక నేతలతో పార్టీ నేతలు చెప్పడం మానుకున్నారు. నెల్లూరు పట్టణ నియోజకవర్గం నుంచి నారాయణ మళ్లీ పోటీ చేస్తారని, అధికారంలోకి రాగానే ఎమ్మెల్సీ ఇస్తామని జనసేనపార్టీ నాయకత్వం అక్కడి నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డికి చెప్పినా ఆయన ససేమిరా అంటూ రాజీనామ చేసి పడేశారు. దీంతో ఇక ముందు లీక్ చేయడం మానుకున్నారు. ం అయితే జనసేన ఈసారి యాభైస్థానాలను పొత్తులో భాగంగా కోరుకోవాలని నిర్ణయించుకున్నట్లు తెలిసింది. ఎక్కువగా ఉత్తరాంధ్ర, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఎక్కువగా కృష్ణా, గుంటూరు, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో కొంతతక్కువగా సీట్లు కోరాలని ప్రాధమికంగా నిర్ణయించినట్లు సమాచారం. జనసేన గెలిచే అవకాశాలున్న నియోజకవర్గాలను గుర్తించి ఆ జాబితాను ఇప్పటికే జైలులో ఉన్న చంద్రబాబుకు అందించినట్లు తెలిసింది. ఆయన దీనిపై ప్రాధమికంగా పరిశీలన జరుపుతున్నట్లు తెలిసింది. యాభై కాకపోయినా కనీసం నలభై స్థానాలయినా జనసేనకు పొత్తులో భాగంగా ఇవ్వాల్సి ఉంటుంది. లేకుంటే పవన్ పార్టీకిదూరమయ్యే అవకాశాలుంటాయి. సీనియర్ల అభ్యంతరం... కానీ నలభై నియోజకవర్గాల్లో పార్టీ సింబల్ లేకుండా ఉండటంపై తెలుగుదేశం పార్టీ సీనియర్ నేతలు పెదవి విరుస్తున్నారు. జగన్ నుఓడించాలన్న కసితో సీట్లను శాశ్వతంగా కోల్పోయే అవకాశాలు ఇవ్వవద్దని సూచించినట్లు తెలిసింది. సింబల్ లేకపోతే దశాబ్దకాలంగా సైకిల్ పార్టీకి ఓటేస్తున్న వారు గాజు గ్లాసు మీద ఓటు వేయడానికిమొగ్గు చూపరని, ఈసారి అక్కడ గెలిస్తే తమకు భవిష్యత్ లో సీటు రాదని భయపడిపోయి వైసీ?పీకి వేసే ప్రమాదముందని హెచ్చరిస్తున్నారు. జనసేనకు ఇరవైకి మించి సీట్లు ఇవ్వడం అనవసరమన్న అభిప్రాయం పార్టీ నేతల్లో వ్యక్తమవుతుంది. అయితే దీనిని ఫైనల్ చేయాల్సింది చంద్రబాబు కావడంతో ఆయనపై భారం వేయక తప్పని పరిస్థితి. ఈ ఎన్నికల్లో జనసేన అవసరం కూడా టీడీపీకి ఉంది కాబట్టితమ్ముళ్లు త్యాగాలకు సిద్ధం కావాల్సిందే.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

ఆదివారం 29,అక్టోబరు 2023

# ఇష్టం లేనంత ఇష్టం...

అవును. సూర్యకాంతం అంటే నాకు ఇష్టం లేదు. పైగా కోపం కూడా. నా భార్యను నానా ఇబ్బందులు (సినిమాల్లోనే సుమా) పెడుతూంటే చూసే భాగ్యం లేకుండా ఆమె కడుపున జన్మించే అవకాశం ఇవ్వనందుకు సూర్యకాంతం అంటే నాకు ఇష్టం లేదు. ప్రపంచానికి వెలుగులు పంచే ఆ పేరు నా కూతురుకి పెట్టుకోకుండా ఆమె ఒక్కరికే సార్ధకం చేసుకున్నందుకు కూడా సూర్యకాంతం అంటే ఇష్టం లేదు. ఆ మహాతల్లి స్వహస్తాలతో చేసిన పులిహోరని మంచింగ్‌లా నంజుకునే అదృష్టం ఇవ్వనందుకు కూడా సూర్యకాంతం అంటే నాకు అస్సలంటే అస్సలు ఇష్టం లేదు. సూర్యకాంతం చేతి పులిహోర రుచిని ఊరించి ఊరించి చెప్పిన మహాదర్శకుడు బాపుని చూసి చచ్చేంత ఈర్ష్యపడడాన్ని మిగిల్చిన ఆ మహాతల్లి అంటే నాకు కోపం.సూర్యకాంతం అంటే నాకు చచ్చేంత ఇష్టం. 'ఈ లోకంలో నేను కొన్నాళ్లు ఉంటా... నా కోసం నువ్వు మరణిస్తావా' అని ఆ తల్లి అడిగితే వేల మంది మరణశయ్యలపై చిరునవ్వుతో పడుకునేవారు. ఆమె అలా అడగరు. 'నే లేకున్నా... అందరూ బాగుండాలి' అనుకునే మనిషి కదా, అందుకే కొన్ని పాత్రల్ని మనకి మిగిల్చి వెళ్లిపోయారు. ఈ మధ్య ఆటోల వెనుక చూస్తున్నాం 'అందరూ బాగుండాలి, అందులో నేనుండాలి'– ఈ వాక్యం సూర్యకాంతం నుంచే పుట్టిందేమో!'మంచి నీళు... మంచినీళ్లు... ఇంత ముద్ద ముందు పడేస్తారు. మంచినీళ్లు ఇవ్వరు... ఇదిగో నిన్నే మంచినీళ్లు... అమ్మ కోడళ్లో.. అమ్మ కోడళ్లో' అంటూ తెలుగు వారి గుండెల్లో గోరంతదీపాన్ని చిరస్థాయిగా వెలిగించుకున్న మహా ఇల్లాలు సూర్యకాంతం. 'కోనసీమ కొబ్బరికి పెసిద్దయితే మన వొటేలు కొబ్బరిపచ్చడికి పెసిద్దనుకో' అంటూ గాజుల కిట్టయ్య సినిమాలో వినాయక కాఫీ– భోజన విడిది యజమాని వియ్యాల వీరమ్మ పాత్రలో సూర్యకాంతం వడ్డనలో భోజనం చేయడం సూపర్ స్టార్ కృష్ణ చేసుకున్న అదృష్టం. కనీసం ఆ సినిమాలో అన్నపూర్ణలా అందరికీ ప్రేమగా వడ్డించే సూర్యకాంతాన్ని చూడడం తెలుగు ప్రేక్షకులు చేసుకున్న పూర్వజన్మ సుకృతం. మాయాబజార్ సినిమాలో హిడింబి పాత్రలో సూర్యకాంతం... సుభద్ర పాత్రలో ఉన్న రుష్యేంద్రమణితో 'ఐశ్వర్యాలు పోతే మాత్రం ప్రతాపాలు ఎక్కడకి పోతాయి' అని అంటారు. మనం ఈ మాటని 'సూర్యకాంతం లేకపోతే మాత్రం ఆవిడ పాత్రలు ఎక్కడికి పోతాయి' అనుకోకుండా ఉండగలమా!? బాపు గారి 'అందాల రాముడు' సినిమాలో 'అప్పు ఇవ్వను అరువిస్తాను' అన్న అమాయకపు సూర్యకాంతమే, పాలకోసం వచ్చిన పిల్లాడ్ని నాగభూషణం పీఏ మిక్కిలినేని గోదారిలో తోసేసిన తర్వాత 'ఓరి నీ జిమ్మడిపోను. నువ్వు మనిషివా పశువ్వా.. కడుపుకి వన్నం తింటున్నావా గడ్డి తింటున్నావా.. మా పిల్లాడికేమైనా అయ్యిందా... పానాలు తీసేస్తాను' అంటూ తొడగొట్టిన సూర్యకాంతం ఒక్కరేనా అని అనుమానం కలగకపోతే మనకి సినిమా చూడడం రానట్లే.'కట్నం ఇవ్వలేని అబ్బ... కూతురికి కాస్త వంట వండడమేనా నేర్పద్దూ' అంటూ కంచం ముందు కూర్చుని చేతులు ఆడిస్తూ కోపావేశాలను ఏకకాలంలో పండించిన నటి ఒక్క సూర్యకాంతమే అనిపిస్తుంది వరకట్నం సినిమా చూస్తే. ఈ సీన్‌లోనే, పక్కనే ఉన్న గిన్నెలోంచి రెండు అరచేతుల అన్నాన్ని కంచంలో పెట్టుకున్న తర్వాత చేతిలో పోసిన చారుని తాగుతూ 'ఎంత బాగుందో' అనిపించినట్లుగా ముఖంలో మూడంటే మూడే సెకన్ల ఎక్స్‌ప్రెషన్ ఇవ్వడం ఇలాతలంలో ఆవిడకు తప్ప ఎవరికి సాధ్యం?తోడికోడళ్లు సినిమా చూసొచ్చిన మా అమ్మ పక్కింటావిడతో 'ఆ సూర్యకాంతం లాంటి తోటికోడలున్న ఇంటికి మా అమ్మాయిని ఇవ్వనుగాక ఇవ్వను. పెళ్లి మాట దేవుడెరుగు. కలో గంజో మాతోనే తింటుంది' అన్న భయం చూశాక, సినిమా ప్రభావం ఎంతుంటుందో నాకు తెలిసొచ్చింది. మహిళలు కోపంగా ఉన్నప్పుడు వంటింట్లో కూరలు ఎలా తరుగుతారో తెలియాలంటే గంగ– మంగ చూడాలి. ఆ సినిమాలో వాణిశ్రీ మీద కోపంతో సూర్యకాంతం కూరలు తరగడం, పళ్లాన్ని విసిరికొట్టడం రాయడం కాదు... చూసి తీరాలి.ఇదంతా సూర్యకాంతం తెర మీద పండించిన నటన. నిజ జీవితంలో సూర్యకాంతం గారిని తెలిసిన వారంతా దేవత అనే అంటారు. నాకు పరిచయం ఉండి... గతంలో సూర్యకాంతం గారిని బాగా దగ్గరగా చూసిన వారు కూడా ఇదే మాట చెప్పారు నాతో. సినీ వ్యాపకం కాకుండా సూర్యకాంతం చాలా పనులు చేసేవారు. బహుశా ఖాళీగా కాలం వెళ్లదీయడం ఇష్టం లేకపోవడమే కావచ్చు. ఆ వ్యాపకాల్లో ఒకటి వడ్డీ వ్యాపారం. ఇది జలగలా రక్తం పీల్చే వడ్డీ వ్యాపారుల్లాంటిది కాదు. సూర్యకాంతంగారి వడ్డీ వ్యాపారం అంటే, ఓ కుటుంబాన్నో, చిత్ర నిర్మాణసంస్థనో, లేదూ ఓ నిర్మాత బరువునో కాసింత మోయడం. ఓ సంఘటన... ఓ పెద్దాయన చెప్పగా నా చెవిన పడింది. బాపు, రమణలకు సూర్యకాంతం ఓ చిత్రానికి డబ్బు అప్పిచ్చారట. అయితే, ఆ అప్పుకి సాధారణంగా తీసుకునే వడ్డీ కాకుండా కాసింత ఎక్కువ చెప్పి మరీ ఇచ్చారట. అనుకున్న ప్రకారం ప్రతీ నెలా కొంత వడ్డీతోనే అసల్ని కలిపి పంపేసేవారట బాపు రమణలు. కొన్ని నెలల తర్వాత ఎప్పటిలాగే వాయిదా డబ్బులు తీసుకుని ఈ పెద్దాయన సూర్యకాంతం ఇంటికి వెళ్ళారు. కాఫీ తర్వాత ఆ కబుర్లు, ఈ కబుర్లు అయ్యాక, డబ్బులు తీసుకువెళ్లినాయన 'అమ్మా... రమణ గారు వాయిదా డబ్బులు పంపించారు' అని జేబులోంచి డబ్బు తీసి ఆవిడకి ఇవ్వబోయారు.దానికి జవాబుగా సూర్యకాంతంగారు 'ఇదిగో అబ్బాయి, వాళ్ల బాకీ ఇంతకు ముందు నెలలోనే తీరింది. ఆ రమణ, బాపు ఇద్దరికి కాసింత బాధ్యత నేర్పిద్దామని ఎక్కువ వడ్డీ చెప్పాను. ఈ డబ్బులు వాళ్లకి ఇచ్చేసి ఇక ముందు కూడా ఇలాగే బాధ్యతగా ఉండమన్నానని చెప్పండి' అన్నారట. ఇదీ సూర్యకాంతం నిజాయితీ, ఎదుటి వారి పట్ల చూపించే అనురాగం.ఇక రెండోది, విదేశాల నుంచి చాలా మంచి మేకప్ సామాన్లను తెప్పించి ఇక్కడి నటీనటులకు అమ్మడం. ఇందులో కూడా లాభాపేక్ష కంటే, తోటి నటీనటులు వాడే మేకప్ వల్ల గ్లామరస్ ప్రపంచంలో ఉన్న వారి అందం ఎక్కడ పాడవుతుందో అనే స్పృహే ఎక్కువ. తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలిత వాడే మేకప్ సామగ్రిలో ఎక్కువ భాగం సూర్యకాంతం దగ్గర కొన్నవే. సూర్యకాంతం స్వర్గస్తులయ్యారని తెలియగానే ముఖ్యమంత్రి హోదాలోనే స్వయంగా వారి ఇంటికి వెళ్లి నివాళులర్పించారు జయలలిత. మహాకవి కాళిదాసు కావ్యధర్మం గురించి చెబుతూ ముగింపు ఎలా ఉండబోతోందో ముందే కాసింత తెలిసేలా చేయాలి అంటారు. పాఠకుడో, ప్రేక్షకుడో, వీక్షకుడో... చూస్తున్న, చదువుతున్న, వింటున్న అంశంలోకి ప్రవేశించగానే ముగింపు గురించి ఓ ఆలోచనలో ఉండాలని కాళిదాసు భాష్యం. ఇది నటీనటులకు కూడా వర్తిస్తుంది. అందుకే చాప్లిన్ సినిమాలు నవ్విస్తూ ఏడిపిస్తాయి. ఏడిపిస్తూ నవ్విస్తాయి. ఉత్తరం వాడైన రాజ్‌కపూర్ కూడా అంతే. వీళ్లే కాదు మన సూర్యకాంతం కూడా ఇంతే. తెర మీద ఆమె నటన చూసిన వారికి కోపం తెప్పిస్తుంది. ఆ గయ్యాళితనాన్ని చూసిన రెండు కళ్లూ తెరపై ఉన్న మరో పాత్రని చూసి కన్నీరు కారుస్తాయి. ఆ పాత్ర పట్ల సానుభూతిని కలిగిస్తాయి.చివరిగా ఓ మాట. ప్రభుత్వం ఏటా ఇచ్చే పద్మ అవార్డులు తీసుకున్న నటీనటులెందరో ఉన్నారు. వారందరికీ వందేళ్లు దాటుతాయి కానీ శత జయంతులు ఉండవు.

# రాజ్యాధికారం బానిసత్వంతో రాదు

బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ప్రారంభించిన బి.సీ. కుల గణన ఇండియా కూటమికి ప్రధాన ఎజెండాగా ఉంది. దేశంలో సామాజిక న్యాయం సంపూర్ణంగా జరగాలంటే కులాల వారీగా జనాభా లెక్కలు సేకరించాలని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సి.డబ్ల్యు.సి. తీర్మానించడం ఒక చారిత్రకమైన మలుపు. అంతేగాక రాహుల్ గాంధీ ఇప్పుడు మా ముఖ్యమంత్రులలో బీ.సీ.లే ఎక్కువ ఉన్నారని ప్రకటించాడు. కర్ణాటకలో సిద్ధరామయ్య, రాజస్థాన్‌లో అశోక్ గెహ్లాట్, చత్తీస్‌ఘడ్‌కి భూపేష్ భవేల్, హిమాచల్ ప్రదేశ్‌కు సుఖ్వీందర్ సుక్కు నలుగురు బలహీన వర్గాలకు సంబంధించిన వారేనని, అంతేగాక వీరితో కలిసి ఆయన పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడటం సామాజిక న్యాయం దిశగా ప్రయాణంగా కనిపిస్తుంది. ఈ సందర్భంగా ఐదు ముఖ్యమైన రాష్ట్రాల్లో ఎన్నికల జరగటం ఒక సందర్భం. మధ్యప్రదేశ్, రాజస్థాన్, మిజోరం, తెలంగాణ వంటి కొన్ని ముఖ్యమైన రాష్ట్రాల్లో ఎన్నికలు జరుగుతున్నాయి. ఐదు రాష్ట్రాల్లో దగ్గర దగ్గర 16.14 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. వారిలో 8.2 కోట్ల మంది పురుషులు. 7.8 కోట్ల మంది మహిళలు. అత్యధికంగా మధ్యప్రదేశ్లో 5.6 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. మొత్తం ఓటర్లలో దళిత బహుజన మైనార్టీలే 85%. అయితే అభ్యర్థులుగా నిలబడుతున్న వారు మాత్రం మెజార్టీ వర్గం అగ్రకులాలుగా ఉన్నారు.డబ్బును, మద్యాన్ని నియంత్రించడానికి ఈ నాలుగు రాష్ట్రాల్లో 970 చెక్‌పోస్టులు పెట్టామని చెబుతున్నారు. నిజానికి ఎన్నికలు మొత్తం మద్యం, మాఫియా, డబ్బు పంపిణీలో మునిగిపోయి వుందని అందరికి తెలుసు. ఎన్నికల బరిలో కోటీశ్వరులు, ధనవంతులు, మత్తు మందుల మాఫియాలు, నల్లధనం కుబేరులు, అవినీతి సామ్రాట్‌లు, కల్తీ వ్యాపారులు, విద్యా వ్యాపారులు దేశాన్నే, ప్రపంచాన్నే ముంచగలిగిన అవినీతిపరులు. నీతి, నిజాయితిలేని, వ్యక్తిత్వం లేని, సామాజిక న్యాయ, ధర్మం లేని, జీవితానికి ఒక క్రమం లేని వారు ఎక్కువమంది నిలబడుతున్నారు. ఇకపోతే హత్యలు చేసి మాఫీ చేసేవారు, స్త్రీల మీద అఘాయిత్యం చేసి కేసుల్లో ఉన్నవారు ఎన్నికల్లో భారీగా ఉన్నారు. ఈ దుర్గుణాలకి పార్టీల భేదం లేదు. అందులో ఉన్నవారు ఇందులో ఉంటారు. ఆ పార్టీలో ఉన్నవారు టికెట్ లేకపోతే రెండో రోజే జంప్ అవుతారు. ఎక్కువ మందికి రాజనీతి లేదు. రాజ్యాధికారాన్ని ఒక దోపిడిగా భావించారు. కొన్ని ప్రాజెక్టుని అయితే దశాబ్దాలుగా కట్టి ప్రాజెక్ట్ పూర్తికాకుండా ఆ డబ్బును పార్టీ పరం చేస్తారు. సామాజిక న్యాయానికి దూరంగా బ్రతుకుతున్న పార్టీలు ఇవన్నీ, ఇంతకుముందు ఇచ్చిన మానిఫెస్టోనే మరలా క్రొత్తగా వాటినే ప్రకటిస్తారు. అందుకే అంబేద్కర్ రాజ్యాంగాన్ని పూర్తి చేసిన తరువాత చేసిన ప్రకటన చాలా విలువైనది. జనవరి 26, 1950 నుంచి వైరుధ్యాల జీవితంలోకి మనం అడుగు పెడుతున్నాం. రాజకీయాల్లో సమానత్వం, ఆర్థిక, సాంఘిక జీవితాల్లో అసమానత్వం. ఈ వైరుధ్యాలను తొలగించకపోతే అసమానత్వంతో బాధపడుతున్న ప్రజలు ఈ రాజకీయ ప్రజాస్వామ్య వ్యవస్థను పేల్చివేస్తారు అని హెచ్చరించారు. ఇది చాలా వాస్తవమైన ప్రకటన. రాజ్యాంగం ఇచ్చిన హక్కును గౌరవించలేని అంధత్వం సోకాల్డ్ రాజకీయ నాయకుల్ని వెంటాడుతుంది. మొత్తంగా భారతదేశ వ్యాప్తంగా మనం చూసినప్పుడు సామాజిక అసమానత్వం పునాదులు కూల్చబడాలంటే ఎదుగుతున్న వాణ్ణి గౌరవించి అభిమానించే మానసిక పరిపక్వత పెరగడమే ముఖ్యం. దీనికి కులం అడ్డువస్తుంది. చారిత్రక అవగాహనలేకపోవడం కూడా దీనికి కారణం. అంబేద్కర్ తన రాజకీయ ప్రజాస్వామ్యంలో భారతదేశానికి బ్రాహ్మణవాదం, పెట్టుబడిదారి వాదాలను శత్రువులుగా ప్రకటించాడు. బ్రాహ్మణవాదం అంటే ఇది బ్రాహ్మణులకు పరిమితమైంది కాదు. నా కులమే అన్ని కులాల కంటే అధికమైందనే భావం, ఆ కుల భావంతో ఇతరులను కించపరచడం రెండవది. నేను, నా కుటుంబం, నా కులం మాత్రమే ఆర్థికంగా పైకిరావాలని ఆలోచించడం. కులాన్ని, కుటుంబాన్ని దాటలేనివాడు రాజనీతిజ్ఞుడు కాలేడు. డా॥బి.ఆర్.అంబేద్కర్ ఆలోచనలు ఆనాటి నుండి ఈనాటి వరకు సమకాలీనంగానే



ఉండడానికి కారణం సమాజంలో మార్పు చాలా ఆలస్యంగా జరుగుతుంది. నిజానికి కాంగ్రెస్ పార్టీ కూడా బి.సి.లకు మొదటి నుండి అన్యాయం చేస్తూనే వచ్చింది. కాకా కాలేల్క్ కమీషన్‌ను తొక్కిపెట్టింది. మండల కమీషన్‌ను తొక్కి పెట్టింది. మండల్ కమీషన్ నివేదికలో బి.సి.లకు ఎన్నో సంస్కరణలు చేయబడ్డాయి. ఇకపోతే 1951లో రాజ్యాంగంలో 15(4), 16(4) క్లాజులను పొందుపరచి రాజ్యాంగ పరంగా బి.సి. రిజర్వేషన్లకు వున్న అడ్డంకి తొలగించబడింది. అక్కడి నుండి 1978 వరకు పరిపాలనలో వున్న కాంగ్రెస్ ప్రభుత్వం బి.సి.లకు తమ రాజకీయ చదరంగంలో పావులుగా వాడుకున్నదే తప్ప వారి సంక్షేమానికి ఇసుమంత సౌలభ్యాన్ని కూడా కలిగించలేదు. 20–12–1978న అప్పటి జనతాపార్టీ ప్రధానమంత్రి శ్రీ మురార్జీదేశాయ్ పార్లమెంటులో చేసిన ప్రకటన మేరకు మాజీ పార్లమెంటు సభ్యులు శ్రీ బి.పి.మండల్ అధ్యక్షతన వెనుకబడిన తరగతుల కమీషన్ నియమింపబడింది. ఆ కమీషన్‌లో 1. శ్రీ ఆర్.ఆర్.బోలె (యం.పి) 2. శ్రీ దివాన్ మోహన్ లాల్, 3. శ్రీ దీనబంధు సాహు, 4. శ్రీ కె. సుబ్రహ్మణ్యం, 5. శ్రీ యన్.యన్. గిల్ సభ్యులుగా వున్నారు. ఈ కమీషన్ మొత్తం 40 సిఫార్సులను చేసింది. అందులో ప్రధానమైనవి.

సాంఘికంగా విద్యా విషయకంగా వెనుకబాటుతనం మరియు ఆర్థిక పేదరికం అనేవి అంగవైకల్యం పొందిన కుల వ్యవస్థ యొక్క రెండు ప్రత్యక్ష ఫలితాలు. వీటిని తొలగించడానికి తీవ్రమైన పరిపాలనామార్పులు అవసరం.రిజర్వేషన్లు వుండడం వలన అర్హత, యోగ్యత ఏమీ దెబ్బతినవు, జనాభాలో 52 శాతం వున్న వీరికి ఆ జనాభాకు తగిన రిజర్వేషన్లు విద్యా ప్రభుత్వోద్యోగాల్లోను వుండాలి.ఉద్యోగ నియామకాలలో ప్రత్యక్షంగా భర్తీ చేసుకొనేటప్పుడు అభ్యర్థుల వయస్సు యస్.టి., యస్.సి.ల అభ్యర్థులవలె పొడిగించాలి. ఆయా కులాల్లోని అభ్యర్థులు దొరకనపుడు ఖాళీలను మూడు సంవత్సరాల వరకు అలాగే అట్టి పెట్టాలి.మిగులు భూములు పంపిణీ బి.సి.లకు కూడా జరపాలి.బి.సి. కులాలు 3743 గా తేల్చబడినవి.మండల్ కమీషన్ రిపోర్ట్స్ అమలు జరపకపోవడం వల్లే ఆనాడు కాంగ్రెస్‌కు బి.సి.లు దూరమయ్యారు. ఆ తరువాత జనతా పార్టీ ఏర్పడిన తరువాత మండల్ కమీషన్ రిపోర్ట్స్‌లోని కొన్ని అంశాలు అమలు జరుపడం అనే అంశం గురించే ఆర్.ఎస్.ఎస్. విశ్వహిందూ పరిషత్ జన సంఘ్ బయటకు వచ్చి భారతీయ జనతా పార్టీగా రూపొందింది. వి.పి.సింగ్ లండన్‌లో బి.జె.పి. కాంగ్రెస్ రెండూ బి.సి.ల రిజర్వేషన్‌ల విషయంలో ఒకటిగానే ఉన్నాయని ఈ వ్యాసకర్తతో స్వయంగా చెప్పారు. ఇప్పుడు రాహుల గాంధీ ప్రకటనలో మండల్ కమీషన్ ప్రస్తావన రాలేదు. బి.జే.పి., బి.సి.లంతా హిందువులే అని ప్రకటిస్తుంది. డా॥ బి.ఆర్.అంబేద్కర్ తన శూద్రులెవరు?లో శూద్రులను, క్షత్రియత్వం నుండి క్రిందకి నెట్టి బానిసలుగా మార్చారని చెప్పారు. అంతేకాదు బ్రాహ్మణిక శాసన కర్తలు శూద్రులకు వ్యతిరేకంగా చేసిన శాసనాలు అలా ఉన్నాయి. వాటి సారాంశాన్ని అంబేద్కర్ పేర్కొన్నారు. సాంఘిక వ్యవస్థలో శూద్రుడు కట్ట కడపటి స్థానం తీసుకోవాల్సి ఉంది, శూద్రుడు అపవిత్రుడు కాబట్టి అతడు చూస్తూ, వింటూ ఉండగా ఏ పుణ్యకర్మా ఆచరించకూడదు, ఇతర వర్ణాల వారితో పాటుగా శూద్రుణ్ణి గౌరవించాల్సిన పనిలేదు, శూద్రుని ప్రాణానికి విలువలేదు. ఎవరైనా ఎట్టి నష్ట పరిహారం చెల్లించ నక్కరలేకుండా శూద్రుణ్ణి చంపివేయవచ్చు. మహా అయితే బ్రాహ్మణ క్షత్రియ వైశ్యుల విషయంలో కన్నా ఏదో కొద్దిపాటి మొత్తం చెల్లించాల్సి ఉంటుంది. శూద్రుడు జ్ఞానం సంపాదించకూడదు. అతనికి విద్యాదానం పాపము, నేరమూను, శూద్రుడు ఆస్తి సంపాదించకూడదు. బ్రాహ్మణుడు తనకు ఇష్టం వచ్చినప్పుడు ఆ ఆస్తిని తీసేసుకోవచ్చు, శూద్రుడు రాజోద్యోగం చేయజాలడు, ఉన్నత వర్గాల వారికి సేవ చేయడమే శూద్రుని విధి, ముక్తిమార్గం, ఉన్నత వర్గాల వారు శూద్రులను వర్ణాంతర వివాహం చేసుకోకూడదు. అయితే శూద్ర స్త్రీని ఉంపుడుగత్తెగా పెట్టుకోవచ్చు. శూద్రుడు ఉన్నత వర్గాలకు చెందిన స్త్రీని ముట్టుకొంటే తీవ్ర శిక్షార్హుడవుతాడు, శూద్రుడు దాస్యంలో పుట్టాడు అతడిని సర్వదా దాసునిగానే ఉంచాలి. (శూద్రులెవరు అనే గ్రంథంలో అంబేద్కర్ శూద్రులను ఎలా బానిసలుగా చేసిందో ఈ వైదిక సమాజం వేదాలు, బ్రాహ్మణాలు, ధర్మశాస్త్రాల ఆధారంగా నిరూపించారు. ఇవే భావాలు ఇప్పటికి ఆర్.ఎస్.ఎస్. విశ్వహిందూ పరిషత్, బి.జె.పి.కి ఉన్నాయి. నిజానికి అంబేద్కర్ దళితుల కోసమే కాదు, బహుజనుల కోసం, మైనార్టీల కోసం ఎంతో చేశాడు. కానీ బి.సి.లు ఏ బానిసత్వాన్ని అయితే వైదిక, బ్రాహ్మణవాదం, హిందూ వాదం వారిపై రుద్దిందో అదే హిందూ ఆచారాలని ఆచరించడం ఆశ్చర్యాన్ని కొలిపే విషయం. నిజానికి సామాజిక, రాజకీయ బానిసత్వం అనే బావజాలం కట్టు బానిసలుగా చేస్తుంది. శూద్రులను బానిసత్వం నుండి విముక్తి చేయడం కోసం, సామాజిక, సాంస్కృతిక రంగాల్లో తీవ్రంగా కృషి చేశారు. జ్యోతిబా ఫూలే, బ్రాహ్మణులు శతాబ్దాలుగా శూద్రులకు నూరిపోసిన మూఢనమ్మకాలు సర్పబంధాలవలె వారిని కట్టిపడేశాయి. వారు వాటిని విచారించడం రాజకీయంగా ఆర్థికంగా వారిని పైకి తేవటం, ప్రభుత్వ కర్తవ్యం. బ్రాహ్మణుల గురించి ప్రభుత్వం అంత బాధ్యత వహించనవసరం లేదు. వారు అన్ని రంగాలలోనూ ముందున్నారు. ప్రభుత్వం చూడవలసింది శూద్రులనే. శూద్రుల మనస్సు హృదయమూ సంతోషపడినట్లయితే ముందు ముందు బ్రిటీష్ ప్రభుత్వం వారి విధేయత గురించి ఆలోచించవలసిన అవసరమే రాదు” అంటూ జోతిబా ఎంతో చెప్పాడు. జోతిబా ఫూలే ఉద్యమం 1840 నుండి 1880 వరకు బలంగా సాగింది. ఆయన సత్య శోధక్ సమాజాన్ని స్థాపించి శూద్రుల్లోనూ, దళితుల్లోనూ ఉత్తేజకరమైనటువంటి మార్పులు తీసుకువచ్చాడు. ఆనాటి నుండి ఈనాటి వరకు శూద్రుల్లోని భూస్వామ్య కులాలు ఓబిసిల నుండి విడిపోయాక బ్రాహ్మణవాదులు, భూస్వామ్య కులాలు కలసి ఓబిసిలను దళితులను అణుస్తూ వచ్చారు. నిజానికి 1870 దశకంలోనే జోతిబా ఆయన శ్రీమతి ఈ నిమ్న జాతుల పాఠశాలల కోసం సుమారు పది సంవత్సరాల పాటు కృషి చేశారు. అవి స్థిరపడ్డాయనుకొన్న తర్వాతనే వాటి నుంచి ఇతర సాంఘిక, సేవా కార్యక్రమాలవైపు దృష్టి మళ్ళించారు. అయితే విదేశీయుల ఆదరణ తగ్గటం, స్థానికులు వాటిపై తగినంత శ్రద్ధ చూపకపోవటం వంటి కారణాల వల్ల అవి ప్రత్యేకంగా నిలబడలేకపోయాయి. ప్రభుత్వ గ్రాంటు నిలిపివేసి వీటిని 1847లో లోకల్ ఫండ్ కమిటీకి, 1894లో ప్రభుత్వానికి అప్పగించారు. చివరకు ఇవి పురా మునిసిపాలిటి పాఠశాలలలో చేరిపోయాయి. జోతిబా ప్రారంభించిన బాలికా పాఠశాలలు 1869 వరకు ప్రత్యేకంగా ప్రభుత్వ గ్రాంటుతో నడిచాయి. తర్వాత అవి కూడా మునిసిపాలిటీ పరమయ్యాయి. నిజానికి దళితులని, శూద్రులని ఎప్పటికప్పుడు నూత్నమైన నినాదాలతో అగ్రకుల పార్టీలు మోసం చేస్తూనే వస్తున్నారు. అంబేద్కర్, మహాత్మఫూలే, పెరియార్ రామస్వామి నాయకర్, సామాజిక, సాంస్కృతిక రాజకీయ విముక్తి కోసం బాటలు వేస్తూనే వచ్చారు. కానీ దళిత బహుజనులు, మైనార్టీలు మత భావాల ఊబిలో కూరుకుపోయాయి. రాజ్యాధికారాన్ని అగ్రవర్ణ పార్టీల మీద ఆధారపడి పొందాలనే భావనలోనే ఇంకా ఉన్నారు. ఇండియా కూటమి ఒక దళితుడిని ప్రధానమంత్రిగా ప్రకటించే స్థాయిలో ఎందుకు లేదు. బి.జె.పి. శాస్త్ర జ్ఞానాన్ని అడ్డుకుంటూ లౌకిక భావజాలాన్ని తుడిచివేస్తూ, దళితులపై దారుణమైన దాడులు చేస్తూ గిరిజనుల ఆవాసాల మీద మారణకాండలు నిర్వహిస్తూ, నిరంతరం రాజ్యాంగ సూత్రాలను ధ్వంసం చేయాలనే ఆలోచనతో ముందుకెళ్తున్న బి.జె.పి.ని కొన్ని ప్రయోజనాలను ఆశించో, కొన్ని ఆచారాలకు లోబడో, మళ్ళీ మళ్ళీ అదే పార్టీని, అదే నాయకుల్ని ఎన్నుకుంటూ వారి గంభీరమైన ఉపన్యాసాలకు మైమరచిపోయి వారికి సామాజిక, రాజకీయ, బానిసత్వం చేస్తూనే వస్తున్నారు. అంబేద్కర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ లక్షలాది మంది అంటరానివారు, కోట్లాది మంది గిరిజనులు రాజ్యాధికారానికి నోచుకోకుండా పోవడానికి కారణం రాజకీయాల్లో ఉన్న వర్ణతత్వమే అని చెప్పారు. బ్రాహ్మణులు తమ వర్ణం ద్వారా సంఖ్య తక్కువైనా రాజ్యాధికారంలో ప్రధాన పాత్ర వహించారు. నిజానికి అప్పటికి, ఇప్పటికి డా॥బి.ఆర్.అంబేద్కర్ మార్గంలోనే దళితుల విముక్తి ఆధారపడి ఉందనేది ముఖ్యంగా దళిత, బహుజనులు గమనించినప్పుడే మత, కుల భావాలకు అతీతంగా కుల నిర్మూలనా భావంతో సమ సమాజ నిర్మాణం సాధ్యమవుతుంది. మహాత్మఫూలే, అంబేద్కర్ భావజాలం మార్గంలోనే దళిత బహుజనులకు సామాజిక రాజకీయ విముక్తి. వారి మార్గంలోనే నడుద్దాం.



డాక్టర్ కత్తి పద్మారావు.

# నవంబర్ నుంచి రేషన్ షాపులలో కందిపప్పు

విజయవాడ, అక్టోబరు 28 :ప్రజాపాలన ప్రతినిధి :నవంబర్ నుంచి క్రమం తప్పకుండా లబ్ధిదారులకు కిలో చొప్పున అందించనుంది. తాజాగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ 10 వేల టన్నుల కందిపప్పు కొనుగోలుకు హైదరాబాద్ అగ్రికల్చరల్ కో?ఆపరేటివ్అసోసియేషన్ లిమిటెడ్ (హాకా)కు ఆర్డర్ ఇచ్చింది. అయితే హాకా వద్ద కూడా తగినంత నిల్వలు లేకపోవడంతో 7,200 టన్నుల సరఫరాకు అంగీకరించింది.ఇందులో భాగంగా తొలి దశలో 3,660టన్నులు, రెండో దశలో 3,540 టన్నులు అందించనుంది. ఇప్పటికిప్పుడు అంటే వచ్చే నెల అవసరాలకు గాను 2,300 టన్నుల సరఫరాకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. అంతర్జాతీయంగాపప్పుధాన్యాల కొరతతో రేట్లు ఆకాశాన్నంటాయి. దేశవ్యాప్తంగా పంట ఉత్పత్తులు బహిరంగ మార్కెట్కు వెళ్లిపోవడంతో భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ)వద్ద కూడా నిల్వలు కరువయ్యాయి. ఫలితంగాకందిపప్పు పంపిణీకి అవాంతరాలు ఏర్పడ్డాయి. ప్రస్తుతం మార్కెట్‌లో కిలో కందిపప్పు రకాన్ని బట్టి రూ.150 నుంచి రూ.180 వరకు ఉంది. కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన హాకా నుంచి మద్దతు ధరప్రాతిపదికనే కందులు సేకరించనున్నప్పటికీ.. వాటి కిలో అదనంగా ప్రాసెసింగ్, ప్యాకేజింగ్, రవాణా ఖర్చులు అవ్వనున్నాయి.ఈ మొత్తంలో రూ.67కు మాత్రమే కిలో కందిపప్పును ప్రభుత్వం లబ్ధిదారులకుఇవ్వనుంది. అంటే దాదాపు సబ్సిడీ రూపేణా ప్రభుత్వం రూ.70పైగానే భరిస్తున్నట్లు సమాచారం. ఈ నెలాఖరు నాటికి చౌక ధరల దుకాణాల వద్దకు అందుబాటులో ఉన్న నిల్వల ప్రకారం సరుకునుతరలించనుంది. డిసెంబర్, జనవరిల్లో పూర్తి స్థాయిలో కార్డుదారులకు సబ్సిడీ కందిపప్పును ఇచ్చేందుకు కసరత్తు చేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారులకు పంపిణీ చేసేందుకు వీలుగా 50 వేల టన్నులకందిపప్పును కేటాయించాలని కేంద్రానికి పదేపదే విజ్ఞప్తి చేసింది. తొలుత కర్ణాటకలోని బఫర్ స్టాక్ నుంచి 9,764 టన్నులు కందులు కేటాయించగా వాటిలో నాణ్యత లోపించింది. ఆ తర్వాత రెండుసార్లుజూన్, సెప్టెంబర్‌ల్లో కేటాయింపుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపింది. కానీ, కేంద్రం నుంచి స్పందన రాలేదు.మండల స్టాక్ సెంటర్ (ఎంఎల్ఎస్)ల్లోని స్టాక్ మొత్తాన్ని పంపిణీకి విడుదలచేయడంతో నిల్వలు నిండుకున్నాయి. ఈ నేపథ్యంలో ఇటీవల కేంద్ర ప్రభుత్వం హాకా నుంచి కందిపప్పును తీసుకోవాలని సూచించింది. ఈ నేపథ్యంలో వచ్చే మూడు నెలలకు హాకా సరఫరా చేసేకందిపప్పును రాష్ట్ర ప్రభుత్వం వినియోగించనుంది.భవిష్యత్తులో అంతరాయం లేకుండా సరఫరా చేసేందుకు జనవరి నుంచి పౌరసరఫరాల సంస్థ ద్వారా నేరుగా రైతుల నుంచి మార్కెట్ ధరకు ప్రభుత్వంకందులు సేకరించనుంది. తొలుత ఈ ఖరీఫ్‌లో 30 వేల టన్నులు సేకరించాలనే యోచనలో ఉన్నారు. వాటిని స్వయంగా మరాడించి ప్యాకింగ్ చేయించి సబ్సిడీపై కార్డుదారులకు అందించేలా ప్రణాళికరూపొందించారు.

# బాబు బెయిల్ పై కొనసాగుతున్న సందిగ్ధత



విజయవాడ, అక్టోబరు 28 :ప్రజాపాలన ప్రతినిధి : తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ఆరోగ్య సమస్యలతో సతమతం అవుతున్నారని టీడీపీ ఆందోళన వ్యక్తం చేస్తోంది. కొద్ది రోజుల క్రితం జైల్లో అధికఉష్ణోగ్రతలతో చంద్రబాబుకు ఒంటిపైదద్దుర్లు వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేయడంతో ఏసీబీ ప్రత్యేక కోర్టు చంద్రబాబు బ్యారక్‌లో ప్రత్యేకంగా టవర్ ఏసీ ఉంచేందుకు అనుమతించింది. ఆ తర్వాత కూడా బాబుకు అనారోగ్య సమస్యలుకొనసాగుతున్నాయని టీడీపీ ఆరోపిస్తోంది. మరోవైపు బెయిల్ కోసమే వైద్య సమస్యల్ని తెరపైకి తెస్తున్నారని వైసీపీ ఆరోపిస్తోంది. 74ఏళ్ల వయసులో చంద్రబాబు తీవ్ర సమస్యలతో ఇబ్బంది పడుతున్నారనిమధ్యంతర బెయిల్ కావాలని గురువారం బాబు తరపు లాయర్లు హైకోర్టును ఆశ్రయించారు.బాబు కుడి కంటికి అత్యవసరంగా శస్త్ర చికిత్స అవసరం ఉందని, వ్యక్తిగత వైద్యుల ద్వారా చికిత్స తీసుకోవాల్సిఉన్నందున మధ్యంతర బెయిలు మంజూరు చేయాలనికోరుతూ హౌజ్ మోషన్ పిటిషన్ దాఖలుకు అనుమతి ఇవ్వాలని అభ్యర్థించారు. ఈ పిటిషన్ విచారణకు హైకోర్టు నిరాకరించింది.బాబు పిటిషన్‌పైఅత్యవసరంగా విచారణ జరపాలని చంద్రబాబు తరఫు న్యాయవాదులు చేసిన విజ్ఞప్తిని హైకోర్టు తిరస్కరించింది. వైద్య పరీక్షలు నిర్వహించాల్సిన అవసరం ఉందని ప్రభుత్వ వైద్యులు సైతం నివేదికలుఇచ్చారని చంద్రబాబు పిటిషన్లో పేర్కొన్నారు. ఎల్వీ ప్రసాద్ ఆస్పత్రి వైద్యులు ఇచ్చిన నివేదికను జత చేశారు.ఈ ఏడాది జూన్‌లో ఎడమ కంటి శుక్లం శస్త్రచికిత్స చేయించుకున్నారు. సెప్టెంబరులోపు కుడికంటికి సైతం చికిత్స చేయించుకోవాలని వైద్యులు సూచించారు. ప్రస్తుతం కుడి కంటి చూపు మందగించిన కారణంగా అత్యవసరంగా శస్త్ర చికిత్స అవసరమని వివరించారు. జాప్యం చేస్తే చూపు పూర్తిగామందగించే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. దీనిపై ఎల్వీ ప్రసాద్ కంటి వైద్య నిపుణులు అక్టోబర్ 21న ఇచ్చిన నివేదికను కోర్టు ముందు ఉంచారు.మరోవైపు బాబు పిటిషన్ నేపథ్యంలో చంద్రబాబు ఆరోగ్యపరిస్థితిని జిల్లా మెడికల్ బోర్డుకు సిఫార్సు చేయాలని సిఐడి కోరే అవకాశాలు ఉన్నాయి. రిమాండ్ ఖైదీల అత్యవసర చికిత్సల విషయంలో సాధారణ ఖైదీలకు వర్తించే నిబంధనలే ఎవరికైనా వర్తిస్తాయనిబాబుకు కూడా మెడికల్ బోర్డు సిఫార్సు చేస్తే ప్రభుత్వమే శస్త్ర చికిత్సలు చేయించే అవకాశాలు ఉన్నాయి. సాధారణ ఖైదీలకు భిన్నంగా రిమాండ్‌లో ఉండగా సొంత వైద్యానికి అనుమతించే అవకాశాలుఉండవని న్యాయవాదులు చెబుతున్నారు. ప్రస్తుతం హైకోర్టుకు సెలవులు కొనసాగుతున్నందున రెగ్యులర్ బెంచ్ విచారించే వరకు వేచి ఉండాలని కోరే అవకాశాలు లేకపోలేదని న్యాయనిపుణులుచెబుతున్నారు. దీనిపై హైకోర్టు నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.ఎల్గార్ పరిషత్ కేసులో మహారాష్ట్ర జైల్లో ఉన్న 84ఏళ్ల విప్లవకవి వరవరరావు కంటి చూపుకు శస్త్ర చికిత్స కోసం రెండేళ్ల న్యాయపోరాటం చేశారు.ముంబై ఆస్పత్రుల్లో చికిత్సను భరించలేనని, తెలంగాణ రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగిగా హైదరాబాద్‌లో శస్త్ర చికిత్స చేయించుకుంటానని చేసిన విజ్ఞప్తిపై ఎన్ఐఏ కోర్టుల నుంచి సుప్రీం కోర్టు వరకు దాదాపు రెండేళ్లపాటు విచారణ సాగినట్టు న్యాయనిపుణులు గుర్తు చేస్తున్నారు.ఏదైనా కేసు విచారణలో ఉండగా ఖైదీలకు ప్రత్యేక మినహాయింపులు ఉండవని, సొంత వైద్యానికి అనుమతించరని చెబుతున్నారు.వరవరరావుకు ప్రత్యేక పరిస్థితుల్లో సుదీర్ఘ న్యాయ విచారణ తర్వాత హైదరాబాద్‌లో శస్త్ర చికిత్సకు అనుమతించారని గుర్తు చేస్తున్నారు. చంద్రబాబుతో పోలిస్తే వరవరరావు వయసులో కూడా పెద్దవారనిచెబుతున్నారు.

# కావలిలో దారుణం

నెల్లూరు,అక్టోబరు 28, :ప్రజాపాలన ప్రతినిధి : నెల్లూరు జిల్లా కావలిలో ఆర్టీసీ డ్రైవర్ పై గుర్తుతెలియని వ్యక్తులు విచక్షణారహితంగా దాడి చేశారు. రోడ్డుపై అడ్డుగా ఉన్న బైక్ ను తీయాలని ఆర్టీసీ డ్రైవర్ హారన్ కొట్టాడు. దీంతో ఆగ్రహించిన కొందరు వ్యక్తులుబస్సును ఫాలో అయ్యి, డ్రైవర్ ను బయటకు దింపి తీవ్రంగా కొట్టారు. దాడి ఘటనను వీడియో తీస్తున్న వారి ఫోన్లను సైతం లాక్కునేందుకు ప్రయత్నించారు. ఎవరొస్తారో చూస్తామంటూ ఆర్టీసీ డ్రైవర్ పై దాడిచేసిన ఘటన సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది.నెల్లూరు జిల్లా కావలి పరిధిలోని మద్దూరుపాడు వద్ద గురువారం సాయంత్రం ఈ దాడి జరిగింది. బెంగళూరు నుంచి విజయవాడ వస్తోన్న ఏపీఎస్ఆర్టీసీబస్సు గురువారం సాయంత్రం కావలి నుంచి విజయవాడకు బయలుదేరింది. దారిలో ఓ బైక్ రోడ్డుకు అడ్డంగా ఉండటంతో బస్సు డ్రైవర్ హారన్ మోగించారు. దీంతో ఆ బైక్ పై ఉన్న వ్యక్తి బస్సు డ్రైవరుతోగొడవకు దిగాడు. ఆ సమయంలో అక్కడ ఉన్న పోలీసులు కల్పించుకుని బస్సును అక్కడి నుంచి పంపించేశారు. అయితే ఈ విషయాన్ని బైక్ పై ఉన్న తన స్నేహితులకు ఫోన్ ద్వారా తెలిపాడు. మొత్తం14 మంది వ్యక్తులు కారులో ఆ ఆర్టీసీ బస్సును వెంబడించి అడ్డుకున్నారు. అనంతరం బస్సు డ్రైవరును కిందకి లాగి తీవ్రంగా దాడి చేశారు. ఈ ఘటన సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికిచేరుకొని ఆర్టీసీ డ్రైవర్‌ను కావలి ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. డ్రైవర్ పై దాడికి పాల్పడిన దేవరకొండ సుధీర్, శివారెడ్డి, మల్లి, విల్సన్, కిరణ్‌లతో పాటు మొత్తం 10 మందిపై పలు హత్యాయత్నంకింద కేసు నమోదు చేశారు.నెల్లూరు జిల్లా కావలి వద్ద ఆర్టీసీ డ్రైవర్ పై కొందరు దుండగులు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఏపీఎస్ఆర్టీసీ ఎండీ ద్వారకాతిరుమలరావు తెలిపారు. అనుచితంగాప్రవర్తించిన వ్యక్తులపై చట్ట పరంగా కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. బెంగుళూరు నుంచి విజయవాడ వస్తోన్న ంఖ 16జి 0702 నెంబర్ సూపర్ లగ్జరీ బస్సు డ్రైవర్ బి.ఆర్.సింగ్ పై ంఔఅ9 1612 నంబర్ గల కారు డ్రైవర్, కారులో వ్యక్తులు భౌతికంగా దాడి చేశారని పోలీసులు గుర్తించారన్నారు. నిందితులపై తిజూఞ సెక్షన్ 217/23 బీ/బ 143, 341, 332,307, 323, 427 సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కేసులో ఉన్న పలువురు నిందితుల కోసం గాలిస్తున్నట్లు కావలి పోలీసులు తెలిపారన్నారు. ప్రజల మధ్య విధులు నిర్వహించే ఆర్టీసీకార్మికుల పట్ల దౌర్జన్యం చేస్తే తీవ్రమైన చర్యలు తీసుకుంటామని ఆర్టీసీ ఎండీ ద్వారకాతిరుమలరావు తెలిపారు.

# పల్నాడులో నీటి ఎద్దడి

గుంటూరు, అక్టోబరు 28, :ఆరుగాలం కష్టంచి పనిచేసే రైతన్నకు మధ్యలోనే కష్టాలు మొదలయ్యాయి. ఈ ఏడాది రెయినీ సీజన్ లో కూడా తగినంత వర్షాలు లేవు. దీంతో సాగు నీటి ప్రాజెక్ట్ ల్లో నీరు నిల్వ కాలేదు. వంటలువండించేందుకు అవసరమైన నీటికి రైతులు ఎదురు చూపులు చూశారు. వర్షాలు లేకపోవడం, కాలువల ద్వారా నీరు రాక పోవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.ఉమ్మడి గుంటూరు జిల్లాలోనిపల్నాడు, డెల్టా ప్రాంతాల్లో నీటి ఎద్దడి నెలకొంది. డెల్టాలో నాలుగు లక్షల ఎకరాల్లో వరి సాగవుతుంది. అదే విధంగా ఉమ్మడి గుంటూరు జిల్లాలో రెండున్నర లక్షల ఎకరాల్లో మిర్చి సాగు చేస్తారు. అయితేఅటు డెల్టాలో టెయిల్ భూములకు, అప్ ల్యాండ్స్ కు నీరు అందటం లేదు. దీంతో కర్షకులు ధర్నాలు, ఆందోళనలు చేపట్టారు. ప్రభుత్వం ఒక పంటకు నీరు అందించేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తుంది.ఇందులో భాగంగానే అటు పులిచింతల నుండి ఇటు పట్టిసీమ నుండి నీటిని డెల్టా ప్రాంతానికి తరలిస్తున్నారు. దీంతో డెల్టాలో మొదటి పంటైనా చేతికొస్తుందన్న ఆశతో రైతులు ఉన్నారు.ఇక పల్నాడులోమాత్రం సాగు నీటి కొరత అధికంగా ఉంది. సాగర్ లో నీరు కనీస మట్టానికి తగ్గిపోయింది. దీంతో ప్రభుత్వం కూడా సాగర్ ఆయకట్టులో వరి సాగు చేయవద్దని సూచించింది. ఆరు తడి పంటలకు మాత్రవేు ఈఏడాది వారబందీ వద్దతిలో నీరు ఇస్తామని ప్రకటించింది. దీంతో చాలా చోట్ల రైతులు మిర్చి సాగు చేశారు. అయితే ప్రస్తుతం సాగర్ కాలువల ద్వారా ఆరు తడులకు కూడా నీరు ఇవ్వలేని పరిస్థితి నెలకొంది. రుగాలం శ్రమించే అన్నదాతకు సాగు మధ్యలోనే కష్టాలు మొదలయ్యాయి. ఈ ఏడాది వానాకాలంలో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవక రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుల్లో నీరు నిల్వ లేక, కాలువల ద్వారాసాగు నీరందక ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఈ పరిస్థితి తీవ్రమవుతోంది. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని పల్నాడు, డెల్టా ప్రాంతాల్లో తీవ్ర నీటి ఎద్దడి నెలకొంది. డెల్టాలో4 లక్షల ఎకరాల్లో వరి సాగవుతోంది. అలాగే జిల్లా వ్యాప్తంగా 2.5 లక్షల ఎకరాల్లో మిర్చి సాగు చేస్తున్నారు. అయితే, తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో అటు డెల్టాలో టెయిల్ భూములకు, అప్ ల్యాండ్స్కు నీరందడం లేదు. ఈ క్రమంలో కర్షకుల్లో ఆందోళన నెలకొంది. దీనిపై దృష్టి సారించిన ప్రభుత్వం ఓ పంటకు నీరందించేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగా పులిచింతల, పట్టిసీమప్రాజెక్టుల నుంచి నీటిని డెల్టా ప్రాంతానికి తరలిస్తున్నారు. ఈ క్రమంలో డెల్టాలో మొదటి పంటైనా చేతికొస్తుందన్న ఆశ రైతుల్లో నెలకొంది. అటు పల్నాడులోనూ సాగు నీటి కొరత అధికంగా ఉంది. సాగర్ లోనీరు కనీస మట్టానికి తగ్గిపోయింది. దీంతో ప్రభుత్వం కూడా సాగర్ ఆయకట్టులో వరి సాగు చెయ్యొద్దని



రైతులకు సూచించింది. ఆరు తడి పంటలకు మాత్రమే ఈ ఏడాది వారబందీ వద్ధతిలో నీరుఅందిస్తామని ప్రకటించింది. ఈ ప్రకటనతో రైతులు చాలా చోట్ల మిర్చి సాగు చేపట్టారు. అయితే, ప్రస్తుతం వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో సాగర్ కాలువల ద్వారా ఆరు తడులకు కూడా నీరివ్వలేని దుస్థితినెలకొంది. దీంతో మిర్చి రైతులు ఆందోళన చెందుతున్నారు.ఈ క్రమంలో మిర్చి రైతులు ఆందోళనతో పంటను పీకేస్తున్నారు. పెదకూరపాడుకు చెందిన రైతు 5 ఎకరాల్లో మిర్చి సాగు చేపట్టగా, పంటఎదుగుతున్న సమయంలో సాగు నీరు అందలేదు. కనీసం బోరు బావుల నుంచి కూడా నీరు అందివ్వలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశాడు. కళ్ల ముందే తన పంట ఎండిపోవడాన్ని తట్టుకోలేక5 ఎకరాల్లో పంటను ట్రాక్టరుతో దుక్కి దున్నించేశాడు. దాదాపు నెల రోజులుగా సాగు నీటి కోసం ఎదురు చూస్తున్నామని, ఇక పెట్టుబడి పెట్టే పరిస్థితి లేకే ఇలా చేసినట్లు సదరు రైతు ఆవేదన వ్యక్తంచేశాడు. పల్నాడులోని చాలా ప్రాంతాల్లో ఇలాంటి పరిస్థితులే ఉన్నాయని కర్షకులు వాపోతున్నారు. మరో 10, 15 రోజుల్లో వర్షాలు పడకపోతే చాలా ఇబ్బంది పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. మిర్చి పంట ఈ ఏడాది చేతికొచ్చే పరిస్థితి కనిపించడం లేదంటున్నారు. మరోవైపు, తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఉల్లి దిగుబడి సైతం తగ్గింది. దీంతో ధరలు సైతం పెరిగాయి. బహిరంగమార్కెట్ లో ఉల్లి కిలో రూ.60 నుంచి రూ.86 వరకూ విక్రయిస్తున్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లా రాష్ట్రంలోనే ఉల్లి సాగుకు అగ్ర స్థానంలో నిలిచేది. జూన్ నుంచి అక్టోబర్ వరకూ తీవ్ర వర్షాభావ పరిస్థితులనేపథ్యంలో దిగుబడి తగ్గి, ఇతర ప్రాంతాలకు ఎగుమతి సక్రమంగా లేదు. దీంతో ధరలు పెరిగాయని వ్యాపారులు పేర్కొంటున్నారు.

# ఏపీలో ఫైనల్ ఓటర్ల జాబితా..

విజయవాడ, అక్టోబరు 28 :ఏపీ ముసాయిదా ఓటర్ల జాబితాను రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధానాధికారి ముఖేశ్ కుమార్ మీనా విడుదల చేశారు. ఈ మేరకు ఓటర్ల జాబితాను ఆన్ లైన్ లో ఉంచారు. ఈ జాబితా ప్రకారం రాష్ట్రంలో మొత్తం4,02,21,450 మంది ఓటర్లుండగా, మహిళా ఓటర్లు 2,03,85,851 మంది, పురుష ఓటర్లు 1,98,31,791 మంది ఉన్నారు. సర్వీసు ఓటర్లు 68,158 మంది, థర్డ్ జెండర్ 3,808 మంది ఉన్నారు.అత్యధికంగా అనంతపురం జిల్లాలో 19,79,775 మంది ఓటర్లుండగా, అత్యల్పంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో 7,40,857 మంది ఓటర్లున్నట్లు జాబితాలో వెల్లడైంది. ఈ జాబితాను అన్ని జిల్లాల్లోనూరాజకీయ పార్టీలకు ఇవ్వాల్సిందిగా అధికారులకు ఈసీ సూచించింది. దీనిపై అభ్యంతరాలను డిసెంబర్ 9 వరకూ స్వీకరిస్తామని ఈసీ తెలిపింది. ఇంటింటి సర్వే పూర్తయ్యాక 2024, జనవరి 5న తుది ఓటర్లజాబితా వెల్లడిస్తామని పేర్కొంది. 2022 జనవరి 6 నుంచి 2023 ఆగస్ట్ 30 వరకూ అన్ని స్థాయిల్లో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ చేపట్టినట్లు ఈసీ వెల్లడించింది. 21,18,940 ఓట్ల తొలగింపు ప్రక్రియనుపునఃపరిశీలన చేసినట్లు తెలిపింది. ఆగస్టులో చేపట్టిన ఇంటింటి సర్వేలో జీరో డోర్ నెంబర్లతో 2,51,767 ఓట్లు ఉన్నట్లు ఈసీ గుర్తించింది. అలాగే, 1,57,939 ఇళ్లల్లో 10 మంది కంటే ఎక్కువ మంది ఓటర్లునమోదైనట్లు గుర్తించామని ఎన్నికల అధికారులు తెలిపారు.



















# పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమాలలో భాగంగా రక్తదాన శిబిరం

మచిలీపట్నం అక్టోబర్ 28 ప్రజాపాలన ప్రజల రక్షణకై, అసాంఘిక శక్తుల అణచివేతలో ఎందరో పోలీసులు తమ యొక్క ప్రాణాలను పణంగా పెట్టి అమరుల య్యారు. అలా అమరులైన పోలీస్ వారి యొక్క త్యాగాలను స్మరించుకుంటూ ఈనెల 21వ తేదీ నుండి 31వ తేదీ వరకు పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్స వాలు నిర్వహించుకోవడం జరుగుతుంది. అందులో భాగంగా ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో గల స్పందన సమావేశ మందిరం నందు నిర్వహిస్తున్న మెగా రక్తదాన శిబిరానికి జిల్లా ఎస్పీ పి జాషువా ఐపీఎస్ ముఖ్యఅతిథిగా హాజరయ్ వైద్యులతో కలిసి రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఈ భూమి మీద ప్రత్యామ్నాయంగా తయారు చేయలేనివి ఏదైనా ఉన్నదంటే అది మానవ రక్తమేనని,




అలాంటి రక్తం సమయానికి అందక ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారు. అలాంటి ప్రత్యామ్నాయం లేని రక్తం దానం చేయడానికి ఉత్సాహం కనబరుస్తున్న పోలీస్ సిబ్బంది అందరికీ అభినందనలు. మీరు చేస్తున్న రక్తదానం ఎంతోమంది ప్రాణాలను నిలబెడుతుందని అలాగే ఎంతోమందికి ఆదర్శవంతులని తెలిపారు. అలాగే క్షణం తీరిక లేకుండా నిర్వహించే విధుల కారణంగా ఎంతోమంది పోలీసు అధికారులు ,సిబ్బంది వారి ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ సరైన సమయానికి వైద్య పరీక్షలు నిర్వహించుకోక పోవడం వలన అనారోగ్య సమస్యలతో సతమతమవుతూ ఉంటారు. అలాకాకుండా సంవత్సరం లో రెండుసార్లు పూర్తి వైద్య పరీక్షలు చేయించుకుంటే ఎప్పటికప్పుడు వారి ఆరోగ్యం గూర్చి తెలుసుకుంటూ దానికి అనుగుణంగా వైద్య చికిత్సలు తీసుకుంటూ ఉండాలని, మనకి అన్నీ ఉన్నా ఆరోగ్యం లేకుంటే ఏమీ చేయలేమని, మన ఆరోగ్యంతో పాటు కుటుంబ సభ్యుల ఆరోగ్యం కూడా పరిరక్షించుకుంటూ ఉంటే జీవితంలో అన్ని సాధించినట్లేనని తెలిపారు. అనంతరం రక్తదాన శిబిరంలో స్వచ్ఛందంగా ఏ ఆర్ అడిషనల్ ఎస్పీ , రిజర్వ్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ , ఇతర పోలీసు అధికారులు ఉత్సాహంగా రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసి తమ తోటి పోలీస్ అధికారులకు సిబ్బందిలో మరింత ఉత్సాహాన్ని నింపారు. పోలీస్ సిబ్బంది ముందుకు వచ్చి రక్తదానం చేశారు. రక్తదానం చేస్తున్న పోలీసు అధికారులను సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. సామాన్య ప్రజలు, విద్యార్థులు కూడా ఉత్సాహంగా ముందుకు వచ్చి రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. అందులో మరీ ముఖ్యంగా పోలీస్ మహిళా కానిస్టేబుల్ కూడా ముందుకు వచ్చి రక్తదానం చేయడంతో ఎస్పీ గారు ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం స్వాడ్ టీం సిబ్బందితో మాట్లాడి వారి విధుల గూర్చి అడిగి తెలుసుకున్నారు. రక్తదానం చేసిన పోలీస్ సిబ్బందికి ఎస్పీ చేతుల మీదుగా పండ్ల రసాలు అందజేశారు. అనంతరం ప్రతి ఒక్కరికి రక్తదానం చేసినట్లుగా ప్రశంసాపత్రాలను అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఆర్ శ్రీ హరి బాబు , ఏ ఆర్ అడిషనల్ ఎస్పి ఎస్ వి డి ప్రసాద్. బందరు డిఎస్పి వై మాధవ రెడ్డి , ఏ ఆర్ డి ఎస్ పి వెంకటేశ్వరరావు . ఇన్స్పెక్టర్లు , రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, డాక్టర్ బాలసుబ్రమణ్యం , ఇతర వైద్య సిబ్బంది, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## పక్షవాత బాధితునికి కొవ్వలి చేయూత



నరసాపురం, అక్టోబర్ 28 (ప్రజాపాలన ప్రతినిధి) : ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలవారిని ఆదుకోవాలనే సదుద్దేశంతో కొవ్వలి ఫౌండేషన్ ను స్థాపించి బాధితులకు తన వంతు సహాయాన్ని అందిస్తున్నానని కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు అన్నారు. పక్షవాతంతో బాధపడుతున్న మొగల్తూరు మండలం రామన్నపాలె%శీ% పంచాయతీలోని జెట్టిపాలెం గ్రామానికి చెందిన గ్రంధి కనకదుర్గ ప్రసాద్ కు నెలవారీ వైద్యానికి సరిపడే మందులను కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామోహన్ నాయుడు, కొవ్వలి ఫౌండేషన్ ప్రెసిడెంట్ నిమ్మకాయల గోపాలరావులు శనివారం కొవ్వలి రామ్మోహన్ నాయుడు నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ కొవ్వలి ఫౌండేషన్ ద్వారా తన వంతు బాధ్యతగా విద్యా, వైద్య, ఆధ్యాత్మిక రంగాలలో తనవంతుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్కరూ సేవాభావంతో మెలగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంకు భాస్కర నాయుడు, మల్లాడి మూర్తి, నందా రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## మేరీ స్టెల్లా కళాశాలలో కృష్ణ యూనివర్సిటీ అనుబంధ కళాశాలల సమావేశం



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: ఎడ్యుకేషన్ పాలసీ,మరియు 4ఇయర్ డిగ్రీ హెూనర్స్ ప్రోగ్రామ్ గురించి చర్చించే నిమిత్తం ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు వైస్ ఛాన్సలర్ డా. జిజ్ఞాన మని తెలిపారు. ఈ సమావేశం లో డిగ్రీ ఆనోర్స్ ప్రోగ్రామ్ అమలుచేసే విధానము మరియు దాని తీరు తెన్నులు,కళాశాలలు అందిస్తున్న కోర్సులు వివరాలు నియమ నిబంధనలు గురించి వివిధ కళాశాలల ప్రిన్సిపల్స్ వైస్ చాన్సలర్ తో చర్చించారు.ప్రిన్సిపాల్స్ అందించిన సమాచారం ఆధారంగా 4యేర్స్ డిగ్రీ ఆనర్స్ విధానం ను పరిశీలిస్తామని వైస్ ఛాన్సలర్ డా జి .జ్ఞానమని తెలిపారు.కార్యక్రమం సమన్వయకర్తగా డా నవీన అకడమిక్ ఆడిట్ సెల్ , కృష్ణా యూనివర్సిటీ అధికారిని తెలిపారు.ఈ సమావేశంలో స్టెల్లా, లయోలా, సిద్దార్థ, కె బి ఎన్ నోబుల్ కళాశాలల నుండి ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.డా సిస్టర్ రేఖ ,డా సిస్టర్ లీనా క్వాద్రస్ సమీక్షించారు.

## అభివృద్ధి అంటేనే భీమవరం: ప్రభుత్వ విప్ గ్రంధి



భీమవరం, అక్టోబర్ 28 (ప్రజాపాలన ప్రతినిధి) :భీమవరం పట్టణంలో రూ. కోటి ఐదులక్షల నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలలో శనివారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా స్థానిక 34 వ వార్డులో రూ. 38 లక్షల రూపాయలతో నిర్మించే సీసీరోడ్డుకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఇదేవార్డులో రూ. 20 లక్షల 50 వేలతో సీత టవర్స్ ఎదురు రోడ్డునుండి గోపికృష్ణ టవర్స్, ఎస్.ఆర్.కేఆర్ రోడ్ వరకు నిర్మించే బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. రూ. 37 లక్షల 50 వేలతో గోపికృష్ణ టవర్స్ నుండి రాయలం రోడ్ వరకు నూతనంగా నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించారు. అనంతరం 38వ వార్డులో రూ. 11 లక్షల 50వేలతో ఆర్సీసీ క్రాస్ పైప్ లైన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ అభివృద్ధి అంటేనే భీమవరం నియోజవర్గం గుర్తుకు వచ్చేలా అభివృద్ధి పనులు చేస్తున్నామని అన్నారు. ప్రతి వార్డులోను శివారు ప్రాంతాలలో సైతం సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలను చేపట్టడం జరిగిందని ప్రజల సూచనలను పరిగణలోకి తీసుకుని పెద్దఎత్తున అభివృద్ధి పనులను చేస్తున్నామని అన్నారు. రానున్న రోజుల్లో భీమవరం పట్టణాన్ని మరింతగా అభివృద్ధి చేస్తామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షులు పేరిచర్ల విజయ నరసింహారాజు, ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, మున్సిపల్ కమిషనర్ ఎం శ్యామల, గాదిరాజు సుబ్రమణ్య రాజు, చెన్ను చంటి, అడపా బాబ్జి, గూడూరి ఉమాబాల, కొప్పర్తి జనార్ధన్, ముదునూరు సుబ్బరాజు, పిప్పళ్ళ నాని, ఏఎస్ రాజు, చిగురుపాటి సందీప్, ముత్యాల బుజ్జి, పద్మాలయ రామకృష్ణంరాజు, సాంబ్రాణి నరేష్ ,గంటా సుందర్ కుమార్, పాలపర్తి జోనా, రేవూరి గోగురాజు, బొర్రా వాసు, వాకా ఉదయ్, నిమ్మల బాలసుబ్రమణ్యం, ఆడబాల పవన్, రామాయణం రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతికి సన్మార్గాన్ని నిర్దేశించిన మహెూన్నత వ్యక్తి మహర్షి వాల్మీకి: కలెక్టర్ పి. రాజాబాబు



మచిలీపట్నం అక్టోబర్ 28 ప్రజాపాలన :రామాయణాన్ని మహా అద్భుత కావ్యంగా మలిచి జాతికి సన్మార్గాన్ని నిర్దేశించిన మహెూన్నత వ్యక్తి,మహర్షి వాల్మీకి అని కృష్ణాజిల్లా కలెక్టర్ పి. రాజాబాబు కీర్తించారు. శనివారం కృష్ణాజిల్లా కలెక్టర్ ఛాంబర్ ఎదుట వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడిన జిల్లా స్థాయి వాల్మీకి జయంతి ఉత్సవాలలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.తొలుత జిల్లా కలెక్టర్ వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పి. రాజాబాబు మాట్లాడుతూ, పుణ్య భూమి, కర్మ భూమి మన భారత దేశమని రామాయణం మన పూజ్య గ్రంథమని అలాంటి గ్రంథాన్ని రచించిన మహర్షి వాల్మీకి పూజ్యనీయులన్నారు. ఆయన ఆది కవి వాల్మీకిని స్మరించుకుని,ఆ దివ్య పురుషునికి నీరాజనాలు పలికారు. ఒకే మాట ఒకే బాణం.. ఒకే భార్య.. అనే రాముడి లక్షణాలు చాలా సులువుగా ప్రజలకు అర్థమయ్యేలా తన రచనలతో అందరికీ చేరవేసిన వాల్మీకి మహర్షి గొప్ప శక్తి అని, అందుకే ఒక బోయవాడు కాస్త మహర్షిగా కీర్తించబడ్డారన్నారు. రామా అని పలకడం సైతం రాని వ్యక్తి సమాజానికి సత్యం, ధర్మనిష్ఠ నేర్పి మహర్షి అయ్యారని అన్నారు. వాల్మీకి మహర్షి జీవితం అందరికీ ఆదర్శనీయమని, వారి అడుగు జాడల్లో నడవాలన్నారు. తాను గురిచూసి వదిలిన బాణం తగిలి రెండు పక్షులలో ఒకటి మరణించిన సందర్భంలో శోకం నుండి మొట్ట మొదటి శ్లోకం మనకు అందించిన మహర్షి వాల్మీకి అని కలెక్టర్ కొనియాడారు. వాల్మీకి మహర్షి రామాయణంలో దాదాపు ఇరభై నాలుగు వేల శ్లోకాలు రాశారని, తన చుట్టూ పుట్ట పెరిగినా తన దీక్షను, తపస్సును విడువకుండా పూర్తి చేసిన మహానుభావుడు అందుకే వారు వాల్మీకి మహర్షి అయ్యారని తెలిపారు. మహర్షి వాల్మీకి జయంతి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వ పండుగగా ఆచరిస్తుందని, ఎప్పుడో ఎన్నో వేల సంవత్సరాల క్రితమే జ్ఞానం అనేది ఎవరో ఒకరి సొత్తు కాదని, కృషి చేస్తే జ్ఞాన సముపార్జన ఎవరికైనా సాధ్యమేనని, అది బోయ సామాజిక వర్గానికి చెందిన మహర్షి వాల్మీకి విషయంలో కచ్చితంగా నిరూపితమైందని కలెక్టర్ అన్నారు. వాల్మీకి మహర్షి జీవితం విశ్వ మానవాళికి ఆదర్శనీయమని,వాల్మీకి మహర్షి జయంతి శుభాకాంక్షలు జిల్లా వాసులందరికీ తెలియజేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ఈ సందర్భంగా కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమ,సాధికార అధికారి ఏ. శ్రీనివాసరావు , బీసీ కార్పొరేషన్ ఏఈఓ కె. రాజేంద్ర బాబు, బీసీ వెల్ఫేర్ అసిస్టెంట్ డైరెక్టర్ ఇందిరా, పలువురు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు, బీసీ కార్పొరేషన్, బీసీ వెల్ఫేర్ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థుల చేతుల్లోనే దేశ భవిష్యత్తు



భీమవరం, అక్టోబర్ 28 (ప్రజాపాలన ప్రతినిధి) : విద్యార్థుల చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఉందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని 34వ వార్డులో శనివారం జరిగిన ప్రభుత్వ కార్యక్రమానికి పెద్ద ఎత్తున విద్యార్థులు హాజరై ఆయనకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్తని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి యువతను, విద్యార్థులను ప్రోత్సహించి వారికి బంగారు భవిష్యత్తు కల్పించడానికి అనేక విధాలుగా చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. ప్రతి కుటుంబంలోనూ పిల్లలు బాగా చదివి ఉన్నత అవకాశాలను అందుకోవాలంటే ఖచ్చితంగా ఇంగ్లీష్ భాషపై పట్టు ఉండాలనే సంకల్పంతో ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీషు భాషను ప్రవేశ పెట్టడం జరిగిందని అన్నారు. పిల్లల చదువుల భారం తల్లిదండ్రులపై పడకుండా అమ్మఒడి పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తున్న ఘనత దేశంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మాత్రమే దక్కిందని అన్నారు. ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని సక్రమంగా అమలు చేయడంతో పాటు జగనన్న వసతి దీవెన, జగనన్న విద్యా దీవెన, జగనన్న విద్యా కానుక వంటి పథకాలను విద్యార్థులకోసం ముఖ్యమంత్రి అమలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడానికి రాష్ట్రంలో పారిశ్రామిక రంగాన్ని ప్రోత్సహించారని ప్రతి విద్యార్థి కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి అనుకున్న లక్ష్యాలను సాధించి తమ కుటుంబాలకు, రాష్ట్రానికి, దేశానికి మంచిపేరు తేవాలని ఆయన కోరారు.

## కాకినాడ జిల్లా పోలీసు కార్యాయలంలో వాల్మీకి జయంతి

కాకినాడ :శనివారం నాడు కాకినాడ జిల్లా పోలీసు కార్యాలయంలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు జరిపారు. కార్యక్రమానికి హాజరయిన జిల్లా ఎస్.పి. సతీష్ కుమార్ మాట్లాడుతూ రామాయణ కర్త వాల్మీకి స్వగుణ ధర్మముతో బోయవాడిగా పుట్టి మహర్షి గా రూపాంతరం చెందారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్యపీ అడ్మిన్ శ్రీనివాస్, అడిషనల్ ఎస్పీ ఏఆర్ సత్యనారాయణ, ఆర్.ఐ. (అడ్మిన్) వి.జి. శ్రీహరి రావు, జిల్లా లోని పోలీసు అధికారులు, సిబ్బంది మహర్షి వాల్మీకీ చిత్రపటానికి పూలతో ఘనంగా నివాళులు అర్పించారు.

# పగడ్బందీగా ఈసీ సర్వే..

(మొదటి పేజీ తరువాయి)

బీఎల్వోలు ఆన్లైన్లో ఓట్లను చేర్చేలా దరఖాస్తు చేశారు. ఇదే సమయంలో ఎక్కడైనా ఓటర్ లేకుండా, ఓటర్ కార్డులు ఉంటే వాటిని తొలగించేలా చర్యలు తీసుకున్నారు. వాస్తవంగా సెప్టెంబర్ 21తో ఇంటింటి సర్వే పూర్తి కి డెడ్ లైన్ పెట్టుకున్నప్పటికీ, అది పూర్తి కాకపోవడంతో కొనసాగించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని పోలింగ్ స్టేషన్ల పరిధిలో ఓటర్ల తనిఖీ పూర్తయింది. దీంతో తాజాగా డ్రాఫ్ట్ ఓటర్ జాబితాను విడుదల చేసింది ఎన్నికల కమిషన్. దీనికోసం అన్ని రాజకీయ పక్షాలతో రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముకేశ్ కుమార్ మీనా సమావేశం ఏర్పాటు చేశారు. డ్రాఫ్ట్ ఓటర్ జాబితాకి సంబందించిన సీడీలను అన్ని పార్టీలకు అందించిన తర్వాత వెబ్ సైట్ లో పొందుపరచనున్నారు.

**ఓటు లేకుంటే మళ్లీ దరఖాస్తు చేసుకునే ఛాన్స్**

రాష్ట్రవ్యాప్తంగా జరిగిన డోర్ టూ డోర్ ఓటర్ వేరిఫికేషన్ తో ముసాయిదా జాబితాను ఎన్నికల కమిషన్ రూపొందించింది. ఇప్పటికే ఓట్ల తొలగింపు, ఓట్ల నమోదుపై బూత్ లెవెల్ అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకుని జాబితా రూపొందించారు. అయితే రాజకీయ పార్టీల నుంచి వస్తున్న ఫిర్యాదులతో ఎక్కడైనా లోపాలుంటే మళ్లీ వాటిని సరిదిద్దేలా ఈసీ అవకాశం ఇస్తుంది. మరోవైపు ఒకటికంటే ఎక్కువ చోట్ల ఓటు హక్కు ఉన్న వారి విషయంలో కూడా ఏం చేయాలనే దానిపై ఎన్నికల కమిషన్ నిర్ణయం తీసుకునున్నట్లు సమాచారం. అర్హత ఉండీ, ఓటు లేనట్లయితే తిరిగి చేర్చేలా ఎన్నికల కమిషన్ ఏర్పాట్లు చేస్తోంది. వచ్చే ఎన్నికల కోసం జనవరిలో తుది ఓటర్ జాబితాను ఎన్నికల కమిషన్ ప్రకటించనుంది.

## రంగరాజుకు లయన్స్ క్లబ్ సభ్యుల సన్మానం




ఉండి, అక్టోబర్ 28 (ప్రజాపాలన ప్రతినిధి) : తను గీసిన కార్టూన్లతో రాష్ట్రస్థాయి బహుమతి సాధించి త్వరలో నెల్లూరులో బహుమతి స్వీకరించనున్న ఉండి లయన్స్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ లయన్ గాదిరాజు రంగరాజు అభినందనీయుడని పలువురు వక్తలు పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి ఉండి లయన్స్ క్లబ్ హాలులో క్లబ్ ప్రెసిడెంట్ వేగేశ్న అనంతలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన అభినందన సభలో వారు రంగారాజును అభినందించి సత్కరించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు అనంతలక్ష్మి, కన్నెగంటి రూత్ కళ మాట్లాడుతూ రంగరాజు మాష్టారు లయన్స్ క్లబ్ సభ్యుడు కావటం తమకు చాలా గర్వకారణంగా ఉందని అన్నారు. ఇప్పటికే ఎన్నో పురస్కారాలు, బహుమతులను సాధించారని వారు అన్నారు. క్లబ్ అడ్మినిస్ట్రేటర్ రుద్రరాజు నరసరాజు మాట్లాడుతూ సమాజానికి సేవచేస్తూ అటు సాహిత్యంలో కూడా మంచి కృషి చేయటం రంగరాజు మాస్టారు ప్రతిభకు తార్కాణమని అన్నారు. అనంతరం శాలువ, పుష్ప గుచ్ఛాలతో ఆయనను సత్కరించారు. ఈ సందర్భంగా సత్కారగ్రహీత రంగరాజు మాట్లాడుతూ సాహిత్య రంగంలో మరింత కృషిచేస్తానని అన్నారు. తనను సత్కరించిన క్లబ్ కార్యావర్గాన్నికి, సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు భూపతిరాజు హరనాధ్ రాజు, బొండాడ సూర్య బ్రహ్మానందం, కలిదిండి సీతారామరాజు, బొండాడ కేశవరావు, నంబూరి కాశీ విశ్వేశ్వరావు, పెన్మెత్స రంగప్రసాద్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న పేర్ని కిట్టు



మచిలీపట్నం అక్టోబర్ 28 ప్రజాపాలన: మచిలీపట్నం శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని 11వ డివిజన్ ఆదర్శనగర్ లో నిర్వహించారు. కార్యక్రమంలో పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) నగర కార్పొరేషన్ మేయర్ చిటికెన వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పేర్ని కిట్టు డివిజన్ లో ప్రతి ఇంటినీ సందర్శిస్తూ వైఎస్ఆర్సిపి జగనన్న ప్రభుత్వం లోని సంక్షేమ పథకాలతో లబ్ధి పొందిన లబ్ధిదారులను కలిసి మాట్లాడారు. సచివాలయ సేవలు , ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నగర మేయర్ చిటికెన వెంకటేశ్వరమ్మ డివిజన్ లో ఉన్న మహిళ తో మాట్లాడుతూ సచివాలయ పరిధిలో శానిటేషన్, మంచినీటి సరఫరా పై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో 14వ డివిజన్ కార్పొరేటర్ కాగిత జవహర్లాల్ నెహ్రూ బున్నీ, 10 వ డివిజన్ ఇన్చార్జ్ మహమ్మద్ భాష, 11వ డివిజన్ ఇంచార్జ్ గూడవల్లి నాగరాజు, రెండవ డివిజన్ కార్పొరేటర్ పరింకాయల విజయ్, మాజీ డిప్యూటీ మేయర్ లంక సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# 140వ రోజు ఎమ్మెల్యే గోపిరెడ్డికి ములకలూరు గ్రామంలో ప్రజలు బ్రహ్మరథం



పల్నాడు జిల్లా. నరసరావుపేట. అక్టోబర్ 28 (ప్రజాపాలన ప్రతినిధి.)నరసరావుపేట మండలంలోని ములకలూరు గ్రామ సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించిన నరసరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా డా. గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి ఆర్థిక ప్రయోజనం కల్పించడమే ధ్యేయంగా సీఎం జగన్ నవరత్నాలు అమలు చేస్తున్నారని నరసరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చామని చెప్పేందుకే గడప గడపకూ మన ప్రభుత్వం నిర్వహిస్తున్నామని అన్నారు. శుక్రవారం స్థానిక నాయకులు, అధికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి గ్రామ పరిధిలోని ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరిస్తూ ఎంతమేర లబ్ధి పొందారో వివరించారు. అర్హులై ఉండీ పథకాలు అందనివారు దరఖాస్తు చేసుకోవాలని నరసరావుపేట నియోజకవర్గ గౌరవ శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. ములకలూరు గ్రామంలో సంక్షేమం, అభివృద్ధి ద్వారా 15.30 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశాం. గ్రామంలో త్రీఫేస్ విద్యుత్ సరఫరా కొరకు 2.05 కోట్ల రూపాయలతో ఈ రోజు లైటింగ్ ని ప్రారంభించాం. గ్రామంలో డ్వాక్రా అక్క చెల్లెమ్మలకు 98 గ్రూప్ గానూ 2.10 కోట్ల రూపాయలు బ్యాంకుల ద్వారా మంజూరు చేసాం. కాపు నేస్తం కింద 25 లక్షల రూపాయలుతో ప్రతి అక్క, ప్రతి చెల్లి ఖాతాలో నేరుగా జమ చేసాం. గ్రామంలో కాపు సోదరుడు ఏ.శ్రీనివాసరావు అనే వికలాంగుడికి పల్నాడు జిల్లా వైయస్సార్ దివ్యాంగ అధ్యక్షులు కర్నాటి కృష్ణమూర్తి విన్నపంతో గోపిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఈ రోజు ట్రై సైకిల్ బండిని వికలాంగుడైన శ్రీనివాసరావు కి నియోజకవర్గ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేసాం. గత ప్రభుత్వం చంద్రబాబు ప్రజలను మోసగించి వంచన పాలన సాగిస్తే నేడు మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాత్రం ప్రజలకు మంచి చేసే సంక్షేమ పాలనను అందిస్తున్నారని అన్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అభివృద్ధి, సంక్షేమ రెండు కళ్లుగా పాలన సాగిస్తున్నారని అని కొనియాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, ఎంపీపీ, వైస్-ఎంపీపీ, మండల కన్వీనర్, జడ్పీటీసీ, ఎంపిటిసిలు సర్పంచులు, ఉప సర్పంచులు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, కార్పొరేషన్ డైరెక్టర్లు, సొసైటీ అధ్యక్షులు, సొసైటీ సభ్యులు, నియోజకవర్గ స్థాయి నాయకులు, మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు, సచివాలయ కన్వినర్ లు, సచివాలయ గృహసారథులు, సోషల్ మీడియా కన్వీనర్ లు, జగనన్న అభిమానులు మరియ వివిధ హోదాలలో ఉన్న నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబును కలిసిన నారా భువనేశ్వరి, లోకేష్, కాసాని



రాజమండ్రి : స్కిల్ డెవలప్ మెంట్ కేసులో రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఉన్న చంద్రబాబును నారా భువనేశ్వరి, లోకేష్, కాసాని జ్ఞానేశ్వర్ కలిశారు. ములాఖత్ ద్వారా ఆయనతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. తన ఆరోగ్యం, జైల్లోని పరిస్థితులపై ఏసీబీ కోర్టు జడ్జికి చంద్రబాబు లేఖ రాసిన నేపథ్యంలో వీరి భేటీ ప్రాధాన్యతను సంతరించుకుంది. మరోవైపు తెలంగాణ ఎన్నికలకు సంబంధించి జ్ఞానేశ్వర్ తో చంద్రబాబు చర్చించారు.

## కోటి రూపాయల నిధులతో త్రాగునీటి పనులకు శ్రీకారం: సర్పంచ్ వేల్పుల పద్మకుమారి

పెనుగంచిప్రోలు అక్టోబర్ 28 ప్రజా పాలన ప్రతినిధి జ లజీవన్ మిషన్ నిధులతో సుమారు కోటి రూపాయ లు వెచ్చించి త్రాగునీటి పైపులైన్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారని త్వరితగతిన ఈ పనులు మొదలుపెట్టి ప్ర



జలకు త్రాగునీటి సరఫరా చేస్తామని గ్రామ సర్పంచ్ వేల్పుల పద్మకుమారి ఒక ప్రకటనలో తెలిపారు ఈ పైపులై నిర్మాణ పనులు గ్రామంలో తూర్పు బజారు ఎస్సీ లొకాలిటీపడమట బజారు ఎస్సీ లొకాలిటీ లో ఇంటింటికి పైప్ లైన్ నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు ఈ నిధులు మంజూరవడంలో ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను కృషి అమోఘనియ్య మని ఆమె తెలిపారు గ్రామంలో దీర్ఘకాలంగా నెలకొని ఉన్న తీవ్రమైన నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకొని ఉద యభాను ప్రత్యేకమైన దృష్టి సారించి ఈ నిధులు మం జూరు చేశారని ఆమె అన్నారుఅదే విదంగా మునేరు అవతల వడ్డు నుంచి ఇవతల వడ్డు వరకు నూతన పైపులైను నిర్మాణానికి, ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణా నికి మరో రెండు కోట్ల 18 లక్షల రూపాయల నిధులు మంజూరైనట్లు ఆమె తెలిపారుఈ కార్యక్రమంలో గ్రా మాభివృద్ధి కమిటీ చైర్మన్ వేల్పుల రవికుమార్, ఇంజ నీరింగ్ అసిస్టెంట్ సుధీర్, వార్డు సభ్యులు ఉజ్జలపూ డి రాంబాయి, ఇంటూరి ప్రవీణ్, గుజ్జర్లపూడి ఉదయ బాబు తదితరులు పాల్గొన్నారు

## ట్రాఫిక్ రూల్స్ పాటించి రోడ్డు ప్రమాదాలను నివారించండి

### కేజీభీవీ విద్య సంస్థ ప్రిన్సిపాల్ కుమారి గంగ




భీమిలి ప్రజాపాలన ప్రతినిధి అక్టోబర్ 28:ట్రాఫిక్ రూల్స్ పాటించి, రోడ్డు ప్రమాదాలను నివారించండని భీమిలి కేజీబీవీ విద్యాసంస్థ ప్రిన్సిపాల్ కుమారి గంగ అన్నారు. శనివారం తమ విద్యాసంస్థలో గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జీవో రహదారి ప్రమాదాలు గురించి నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. రోజురోజుకీ పెరుగుతున్న ప్రమాదాల వల్ల చాలా కుటుంబాలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నాయనీ, అవసరం లేకుండా వాహనాలపై తిరగవద్దనీ అన్నారు . కర్బనఉద్ధారాలు నివారించాలని ఇందుకు ప్రతి ఒక్కరూ ప్రభుత్వ రవాణా వ్యవస్థను వినియోగించాలనీ చెప్పారు. గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జీవో వ్యవస్థాపక కార్యదర్శి జే వి రత్నం మాట్లాడుతూ వాహనాలు నడిపేవారు ప్రతి ఒక్కరూ రహదారి నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలన్నారు. ప్రపంచంలో మీరు ఒక్కరే కానీ మీ కుటుంబానికి మీరే ప్రపంచం అన్నది గుర్తుంచుకోవాలనీ చెప్పారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్ పావని, అధ్యాపకులు ఆర్ కీర్తి, కే యశోద, కుసుమ కిరణ్, పి శాంతి, బివి స్రవంతి, వసంత, జి మహాలక్ష్మి, టి యశోద, గ్రీన్ క్లైమేట్ టీం వాలంటీర్లు రాజేశ్వరి, రవితేజ పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## చంద్రబాబు ఆరోగ్యంతో వైసీపీ ఆటలు



భీమవరం, అక్టోబర్ 28 (ప్రజాపాలన ప్రతినిధి) : తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుపై భీమవరం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని 3 వార్డు శ్రీనివాస సెంటర్లో బాబుతో నేను కరపత్రాల పంపిణీ కార్యక్రమం పట్టణ టిడిపి అధ్యక్షుడు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ ఇన్చార్జ్, పశ్చిమ గోదావరి జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షురాలు తోట సీతా రామలక్ష్మీ మాట్లాడుతూ అక్రమ అరెస్టుతో జైలులో ఉంచిన చంద్రబాబు ఆరోగ్యం క్షీణిస్తూ బరువు తగ్గి కంటికి శస్త్రచికిత్స అవసరమని చెప్పిన వైద్యునితోనే శస్త్రచికిత్స అత్యవసరం కాదని వైసిపి ప్రభుత్వం రిపోర్ట్ రాయించి చంద్రబాబు ఆరోగ్యంతో ఆటలాడుతున్నారని విమర్శించారు. టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి మాట్లాడుతూ బాబాయిని చంపిన అవినాష్ రెడ్డి రోడ్లపై తిరుగుతున్నాడని వేలకోట్ల అక్రమ ఆస్తుల కేసులో అరెస్టు అయిన సీఎం జగన్ పది సంవత్సరాలుగా బెయిలుపై అధికారం అనుభవిస్తున్నారని ఏతప్పు చేయని చంద్రబాబును 50 రోజులుగా అక్రమ కేసులలో జైల్లో ఉంచడం వైసిపి ప్రభుత్వానికి తగదన్నారు. రాష్ట్ర కార్యదర్శి వెంద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ ఏపీలో వ్యక్తిగత కక్ష రాజకీయాలు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్ ను గద్దె దింపడం ఖాయమని నవంబర్ 1 నుండి భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం జనసేనతో కలిసి ప్రజల్లోకి వెళ్ళనున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి గూడూరి సుబ్బారావు, కృష్ణబలిజ సాధికారికమిటి రాష్ట్ర సభ్యుడు గంట త్రిమూర్తులు, తెదేపా నాయకులు మాదాసు కనకదుర్గ, సయ్యద్ నసీమబేగం, గంధం రాధ, మద్దుల రాము, మెంటే గోపి, ఎండి నౌషాద్, ఎద్దు యేసుపాదం, మైలాభత్తుల ఐజాక్ బాబు, కోళ్ల నాగబాబు, పంతం వెంకటసతీష్, కోండ్రు శ్రీనివాస్, మల్లువలస రాము, పామర్తి వెంకటరామయ్య, పాలా శ్రీరామదాసు, యలమంచిలి శ్రీనివాస్, కాపా అమర్ బాబు, తిప్పా బాలముత్యం, విన్నకోట వినాయక్, కోళ్ల సీతారాం, భూపతిరాజు బుజ్జిరాజు, పడమట సోమేశ్వర రావు, పాల రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఎండిపోతున్న ప్రతి మిర్చి పంటలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ అక్టోబర్ 28 ప్రజా పాలన ప్రతినిధి శని వారం త క్కెళ్ళపాడు గ్రామం నందు జనసేన నేతలు మరియు తె దేపా నేతల బృందంతో కలిసి ఎండి పో యిన మిర్చి, మొక్కజొన్న పంట పొలాలనుఆమె పరి శీలించారుగత రెండు నెల లు గా వర్షాభావ పరిస్థితు లు ఏర్పడి నేపథ్యంలో రైతులు విపరీతంగా నష్టపో తున్నారని ప్రతి మిర్చి పంటలు పూర్తిగా ఎండిపో యాయని ప్రభుత్వం వెంటనే స్పం దించి నీటి విడు దల చేయాలని రైతులను పూర్తిగా ఆ దుకోవాలని ఆ మె డిమాండ్ చేశారుదేశానికి రైతు వెన్నుముక అం టారు అటువంటి రైతన్నను ప్రభుత్వంనడ్డి విరిచింద న్నారుఎకరా మిర్చికి రైతుకు లక్ష నుంచి లక్షన్నర పె ట్టుబడికి ఖర్చవుతుంది. మొక్కజొన్నకు 50 వేల రూ పాయలు ఖర్చు అవుతుందినీళ్లు లేక పంటలు పూర్తి గా ఎండిపోయాయి. రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి విడనాడి పంట పొలాలకు నీరంధించాలని డిమాండ్ చేశారులేనిపక్షంలో రైతుల పక్షాన ఉద్యమం తీవ్ర రూ పం దాల్చుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో తెదేపా నాయకులు కార్యకర్తలు రైతులు తదిత రులు పాల్గొన్నారు

## సీఎం సహాయనిధి చెక్కులు అందజేసిన ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను




జగ్గయ్యపేట అక్టోబర్ 28 ప్రజాపాలన ప్రతినిధి ని యోజకవర్గంలో పలు ఆరోగ్య సమస్యలతో బాధప డుతున్న పలువురు బాధితులకు ముఖ్యమంత్రి స హాయ నిధి చెక్కులను ప్రభుత్వవిప్ సామినేని ఉ దయభాను అందజేశారు మండలంలోని పోచంపల్లి గ్రామానికి చెందిన పెదవల్లి రాంబాబు 1.20 లక్షల రూపాయలు, వత్సవాయి మండలంలోని తాళ్ళూరు గ్రామానికి చెందిన సిద్దినేని హనుమంతరావుకు 1.20 లక్షల రూపాయలు, పెనుగంచిప్రోలు మండలంలోని లింగగూడెం గ్రామానికి చెందిన మాదినేని శ్రీనివాసరా వు 65 వేల రూపాయలు, ముచ్చింతాల గ్రామానికి చెందిన మదుపల్లి చంద్రావతి 26 వేల రూపాయల మంజూరైన చెక్కులను బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ఓ వైపు ఆరోగ్యశ్రీ పథకంతో ఎందరో పేదలు ఉచిత వైద్య సేవలు పొందుతుంటే,సీఎంఆర్ఎఫ్ కింద మరింత మందికి బాసటగా నిలవడం దేశంలో ఎక్కడా లేదని అన్నారు. ప్రతి కుటుంబానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వై. ఎస్.జగన్మోహన్‌రెడ్డి గారు ఒక పెద్ద కొడుకుగా,ప్రతి కుటుంబానికి ఆర్థికాభివృద్ధి కల్పించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వైఎ స్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులు పా ల్గొన్నారు.

## ఎమ్మెల్యే చోరవతో గర్భిణికి వైద్యం

పాలకొల్లు:పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రికి అర్ధరాత్రి సమయంలో ఒకగర్భిణీ నెప్పులతో ప్రసవానికి వెళ్లగా వైద్యులు అందుబాటులో లేరు. దాంతో కుటుంబసభ్యులు స్థానిక ఎమ్మెల్యే రామానాయుడుకు ఫోన్చేసి సమాచారంఅందించారు. స్పందించిన ఎమ్మెల్యే రామానాయుడు ఆసుపత్రి వద్దకు వెళ్లి గైనకాలజిసట్ వైద్యురాలు, మత్తు మందు డాక్టర్లను బయటనుంచి పిలిపించి హుటాహుటి న వైద్యం అందిచేందుకు కృషిచేశారు . గర్భిణీ ఆరోగ్యవంతమైన ఆడశిశువుకు జన్మనిచ్చింది కుటుంబసభ్యులు ఎమ్మెల్యే రామానాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు.

## డయాలసిస్ సెంటర్ కు బెడ్స్ అందజేసిన రాంకో యాజమాన్యం ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను




జగ్గయ్యపేట అక్టోబర్ 28 ప్రజా పాలన ప్రతినిధి: ప్ర భుత్వ హాస్పిటల్ నందు ఉన్న డయాలసిస్ సెంటర్ కు ప్రభుత్వవిప్,శాసనసభ్యులు సామినేని ఉదయ భాను కృషితో రాంకో సిమెంట్స్ యాజమాన్యం వారు త్రీ ఫోల్డ్ బెడ్స్ ను అందజేశారు. శనివారం ప్రభుత్వ హాస్పటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు కటారి హరిబా బుకి డాక్టర్ అజయ్ రెడ్డికి 70వేలు రూపాయలు వి లువచేసే బెడ్స్ ను అందివ్వడం జరిగింది. ఇప్పటికే ప్ర భుత్వవిప్ సామినేని ఉదయభానుకృషితో ప్రభుత్వ హాస్పటల్ ను మూడు కోట్ల రూపాయలతో ఆధునికర ణ చేయడం,30 పడకల నుండి 50 పడకలకు పెంచ డం,30 లక్షల రూపాయలతో ప్రభుత్వ హాస్పటల్ ఆ వరణలో అంతర్గత సీసీ రోడ్లు,ఇన్ -అవుట్ గేట్లు ఏ ర్పాటు తదితర అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారు ఈ కార్యక్రమంలో రాంకో సిమెంట్ ప్రెసిడెంట్ ఆశిష్ కు మార్ శ్రీవత్సవ్,జనరల్ మేనేజర్ (మెడికల్ ఓ. హెచ్ .ఎస్ రాజ కేశవ్ ప్రసాద్,జిఎం ఫరూక్ మహమ్మద్, డీజీఎం సీతారామరాజు,తదితరులు పాల్గొన్నారు.

## చందాపురం కాజ్ వే ను పరిశీలించిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు

నందిగామ అక్టోబర్ 28 ప్రజా పాలన ప్రతినిధి పట్టణ శివారు చందర్లపాడు రోడ్ లో గల చందాపురంలో లె వెల్ కాజ్ వే (బ్రిడ్జి)" ను శాసనసభ్యులు డాక్టర్ మొం డితోక జగన్ మోహన్ రావు శనివారంపరిశీలించి,ఆర్ అండ్



బి అధికారులతో మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చందాపురం కాజ్ వే మరమ్మ త్తు పనులకు రూ.18 లక్షలుమంజూరైనట్లుతెలిపారు. బ్రిడ్జి కొంత భాగం దెబ్బతినడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున మరమ్మతులు చేయాల్సి ఉంద ని, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లగానే నిధులు మంజూరు చేశారని చెప్పారు. త్వరితగతిన పనులు మొదలుపెట్టి పూర్తిచేయాలని ఆర్ అండ్ బి అధికారు లను ఆదేశించారు. అనంతరం కాజ్ వే మరమ్మత్తు ప నుల నిమిత్తం ట్రాఫిక్ మళ్లింపు చేయాల్సి ఉందని ఆ ర్ అండ్ బి అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురా గాపోలీస్ శాఖ అధికారులతో మాట్లాడి ట్రాఫిక్ మళ్లిం పుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సమీప గ్రామాల ప్రజలకు ఇబ్బందులు కలగకుండా త్వరితగ తిన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశిం చారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వై యస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పా ల్గొన్నారు

## ఫోన్ పోయింది అని ఫిర్యాదు ఇచ్చిన పది నిమిషాల్లో అందించిన భీమిలి పోలీసులు




భీమిలి ప్రజాపాలన ప్రతినిధి అక్టోబర్ 28: విశాఖ జిల్లా భీమిలి నియోజకవర్గం మహిళ పోగొట్టు కున్న ఫోన్ను కేవలం పది నిమిషాలలోనే బాధితురా లకు నేర విభాగం పోలీసు లు అందజేశారు. వివరా లిలా ఉన్నాయి. శుక్రవారం మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో గరికిన కనక అనే మహిళ తమ యొక్క ఫోనును భీమిలి గంటస్తంభం దగ్గర పోగొట్టుకున్నది. అయితే బాధితురాలు గంటస్థంబం దగ్గర ఎంత వెతికినను కనబడలేదు. అయితే ఈ విషయాన్ని భీమిలి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు చేసిన 10 నిమిషాల లోనే నేర విభాగం ఎస్సై సూర్యప్రకాష్ ఫోన్ని వెతికి ఆమెకి అప్ప జెప్పారు. దాంతో ఆమె సంతోషం వ్యక్తం చేస్తూ పోలీసులకు కృత జ్ఞతలు తెలిపారు.



## ఈ హాలీవుడ్ సినిమాతో ప్రభాస్, షారుఖ్ చిత్రాలకి మరింత గట్టి పోటీ




ఈ ఏడాది ఇండియన్ సినిమా దగ్గర ఎప్పుడు జరగని ఓ బిగ్గెస్ట్ క్లాష్ అయితే జరగనున్న సంగతి తెలిసిందే. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా దర్శకుడు ప్రశాంత్ నీల్ తెరకెక్కించిన భారీ యాక్షన్ థ్రిల్లర్ చిత్రం "సలార్" అలాగే బాలీవుడ్ బాద్షా షారుఖ్ ఖాన్ నటించిన చిత్రం "డన్కి" చిత్రాలు ఒకరోజు గ్యాప్ లో అయితే రాబోతున్నాయి. దీనితో ఇది ఒక ఎపిక్ బాక్సాఫీస్ క్లాష్ గా నిలవగా ఈ చిత్రాలతో పాటుగా డిసెంబర్ లో హాలీవుడ్ ప్రముఖ సంస్థ డీసీ కామిక్స్ అండ్ వార్నర్ బ్రదర్స్ ప్రొడక్షన్ లో తెరకెక్కించిన అవైటెడ్ సీక్వెల్ "ఆక్వా మెన్ 2" కూడా ఉంది. అయితే మొదట ఈ చిత్రం డిసెంబర్ 20 కి ఫిక్స్ చేశారు. కానీ ఇపుడు 22 కి షిఫ్ట్ చేసినట్టుగా కన్ఫర్మ్ అయ్యింది. దీనితో ఈ మూడు చిత్రాలు నడుమ ఇటు ఇండియా సహా వరల్డ్ వైడ్ గా కూడా మరింత పోటీ నెలకొంటుంది అని చెప్పాలి. మెయిన్ గా సలార్ రిలీజ్ డేట్ నాడు బాగా ఎఫెక్ట్ ఉంటుంది అని చెప్పొచ్చు. మరి ఆరోజుకి పరిస్థితి ఎలా ఉంటుందో చూడాలి.

## ఫ్యాన్స్ గుండెల్లో శాశ్వత 'ఖైదీ' అయ్యి 40 ఏళ్లు..!



చిరంజీవిని మెగాస్టార్ గా మార్చిన సినిమా, తెలుగు ప్రేక్షకులకే కాకుండా మొత్తం దేశం మొత్తానికి కూడా పరిచయం చేసిన సినిమా 'ఖైదీ'. 1983 లో విడుదలైన ఖైదీ సినిమా గురించి ఇంకా కూడా మాట్లాడుకుంటున్నాము అంటే అప్పట్లో ఆ సినిమా సాధించిన విజయం ఏ స్థాయిదో అర్థం చేసుకోవచ్చు. నాలుగు దశాబ్దాల తర్వాత కూడా ఇంకా కొన్ని ఖైదీ రికార్డులు బ్రేక్ కాలేదు అనడంలో సందేహం లేదు. సంయుక్త మూవీస్ బ్యానర్ లో ఎమ్ తిరుపతి రెడ్డి, ధనుంజయరెడ్డి, సుధాకర్ రెడ్డిలు సంయుక్తంగా నిర్మించారు. కోదండ రామిరెడ్డి దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాకి పరుచూరి బ్రదర్స్ రచన సహకారం అందించారు. చిరంజీవికి జోడీగా మాధవి ఈ సినిమాలో నటించింది. 157 నిమిషాల నిడివి తో వచ్చిన ఈ సినిమాకి చక్రవర్తి అందించిన సంగీతం కూడా గొప్ప బలంగా నిలిచింది. తెలుగు సినిమా ఇండస్ట్రీలో అంతకు ముందు ఎన్నో రివేంజ్ డ్రామాలు వచ్చాయి. కానీ ఈ సినిమా చాలా విభిన్నంగా ఉంటుంది. స్క్రీన్ ప్లే విషయంలో కూడా ప్రేక్షకులను సర్ ప్రైజ్ చేస్తూ దర్శకుడు కోదండ రామిరెడ్డి ప్రయోగం చేశాడు అంటూ అప్పట్లో సినీ విశ్లేషకులు మాట్లాడుకున్నారు. ఇప్పటికి కూడా సినిమాల్లో ఎంట్రీ ఇవ్వాలి అనుకునే వారు ఖైదీ సినిమాను చూడాల్సిందే. తెలుగు సినిమా ఇండస్ట్రీ ఉన్నంత కాలం చిరంజీవి ఖైదీ సినిమా గురించి మాట్లాడుకోవాల్సిందే. అలాంటి ఖైదీ సినిమా విడుదల అయ్యి 40 ఏళ్లు అవుతున్న సందర్భంగా చిత్ర యూనిట్ సభ్యులతో పాటు మెగా ఫ్యాన్స్ ఆ సినిమా గురించి మరోసారి మాట్లాడుకుంటూ ఉన్నారు.

## టిల్లు స్క్వేర్ సెంటిమెంట్.. లేదంటే గట్టి దెబ్బే!



'మరోసారి నవ్వులు పూయిస్తూ చరిత్ర సృష్టించడానికి 'టిల్లు స్క్వేర్' వచ్చేస్తున్నాడంటూ కొత్త రిలీజ్ డేట్‌ను మూవీటీమ్ ప్రకటించిన సంగతి తెలిసిందే. వచ్చే ఏడాది ఫిబ్రవరి 9 రానున్నట్లు చెప్పారు. అయితే ఇప్పుడీ సినిమాకు ఓ సెంటిమెంట్ వర్కౌట్ అయితే సినిమా పక్కా బ్లాక్ బాస్టర్ అవుతుందని అంతా ఆశిస్తున్నారు. అదే అది వర్కౌట్ అవ్వకపోతే మాత్రం.. గట్టి దెబ్బ పడే అవకాశముంటుంది. వివరాల్లకి వెళితే.. సాధారణంగా ఫిబ్రవరి బాక్సాఫీస్ అంటే చాలా తక్కువగా సినిమాలు ప్రేక్షకుల ముందుకు వస్తుంటాయి. ఎందుకంటే ఆ సమయంలో విద్యార్థులకు పరీక్షలు ఉండటంతో ఫ్యామిలీ ఆడియెన్స్ థియేటర్లకు తక్కువగా వస్తుంటారు. అందుకే దర్శకనిర్మాతలు ఎక్కువగా సినిమాలు ఆ సమయంలో రిలీజ్ చేయరు. అయితే గతఐదేళ్లుగా ఆ లెక్క మారుతూ వస్తోంది. ఆ నెలలో వచ్చే అడపాదడపా చిత్రాల్లో ఏదో ఒకటి బ్లాక్ బాస్టర్ హిట్ అయి మంచి వసూళ్లనే అందుకుంటున్నాయి. డీజే టిల్లూ.. 2022 ఫిబ్రవరిలో ఓ ఊపు ఊపేసింది. 2021 ఫిబ్రవరిలో ఉప్పెన వచ్చి బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచింది. 2020 ఫిబ్రవరిలోనూ నితిన్ హీరోగా వచ్చి భీష్మ సినిమా సూపర్ హిట్టయింది. ఇక 2017 నేచరల్ స్టార్ నాని నేను లోకల్, 2018 వరుణ్ తేజ్ తొలి ప్రేమ, నాగశౌర్య ఛలో.. అలా గడిచిన ఐదేళ్లలో ఏటా ఫిబ్రవరికి మీడియం రేంజ్‌గా వచ్చిన చిత్రాల్లో ఓ హిట్ సినిమా పడుతోంది. అయితే 2019తో పాటు ఈ ఏడాది మాత్రమే ఆ మేజిక్ కాస్త తగ్గింది. %శాశ్రీంశీ =ఘుం% – అర్జున్ రెడ్డి లో అలా... యానిమల్ లో ఇలా...! ఈ ఏడాది రైటర్ పద్మభూషణ్, మైఖేల్, బుట్టబొమ్మ, అమిగోస్, వేద, పాప్ కార్న్, వసంత కోకిల, అల్లంత దూరాన లాంటి సినిమాలు అంతగా ఆడలేదు. వీటిలో రైటర్ పద్మభూషణ్ విమర్శకుల ప్రశంసలు దక్కించుకున్నా కమర్షియల్‌గా అంత పెద్ద సక్సెస్ ఏమీ అవ్వలేదు. ఇక 2024లో క్రేజీ సీక్వెల్ టిల్లు స్క్వేర్ రాబోతుంది. మేకర్స్ ఈ సినిమా కచ్చితంగా హిట్ కొడుతుందని తమ ట్వీట్‌తో కాన్ఫిడెన్స్ ప్రదర్శించారు. అలాగే తొలి భాగం సెన్సేషనల్ హిట్ కావడంతో రెండో భాగంపై కూడా ప్రేక్షకుల్లో మంచి అంచనాలే ఉన్నాయి. దీంతో ఫిబ్రవరి సెంటిమెంట్‌తో టిల్లు కూడా మంచి హిట్ కొట్టే ఛాన్స్ ఉందని కొంతమంది అభిప్రాయపడుతున్నారు. సెంటిమెంట్ వర్కౌట్ అయితే ఓకే టాక్ తేడా కొడితే మాత్రం దారుణంగా గట్టి దెబ్బ తగిలే అవకాశముంటుంది. చూడాలి మరి ఏం జరుగుతుందో..

## అర్జున్ రెడ్డి లో అలా... యానిమల్ లో ఇలా...!





విజయ్ దేవరకొండ హీరోగా సందీప్ వంగ దర్శకత్వంలో వచ్చిన అర్జున్ రెడ్డి సినిమా గురించి మాట్లాడుకోవాల్సి వస్తే అందులో ఉన్న ముద్దు సన్నివేశాలు, రొమాంటిక్ తో పాటు వల్గర్ సన్నివేశాల గురించి మాట్లాడుకోవాల్సి ఉంటుంది. తెలుగు సినిమా ప్రేక్షకులు అప్పటి వరకు చూడని కొత్త తరహా రొమాంటిక్ లవ్ స్టోరీని దర్శకుడు సందీప్ రెడ్డి వంగ చూపించి సర్ ప్రైజ్ చేశాడు. అర్జున్ రెడ్డిని తమిళ్ మరియు హిందీలో డబ్ చేశారు. హిందీలో కబీర్ సింగ్ గా అంతకు మించి అన్నట్లుగా రొమాంటిక్ టచ్ ఇచ్చి రూపొందించడం జరిగింది. అర్జున్ రెడ్డి అనే ఒకే ఒక్క సినిమా తో పాన్ ఇండియా రేంజ్ లో గుర్తింపు దక్కించుకున్న దర్శకుడు సందీప్ రెడ్డి వంగ ప్రస్తుతం రణబీర్ కపూర్ తో 'యానిమల్' సినిమాను రూపొందించి ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు సిద్ధం అవుతున్నాడు. డిసెంబర్ 1న విడుదల కాబోతున్న యానిమల్ సినిమా ప్రమోషన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. అందులో భాగంగా ఇప్పటికే టీజర్ ను విడుదల చేయడంతో పాటు పాటలను విడుదల చేయడం జరిగింది. ఇక యూనిట్ సభ్యులు మీడియా ముందుకు వచ్చి సినిమా పై అంచనాలు ఆకాశానికి పెంచే విధంగా వ్యాఖ్యలు చేస్తున్నారు. ముఖ్యంగా హీరో రణబీర్ కపూర్ మాట్లాడుతూ ఇలాంటి ఒక విభిన్నమైన డార్క్ అండ్ డీప్ డ్రామా స్టోరీని నేను ఎప్పుడూ చేయలేదు.. ముందు ముందు చేస్తాననే నమ్మకం కూడా లేదు అన్నట్లుగా పేర్కొన్నాడు. ఈ సినిమా లో యాక్షన్ సన్నివేశాలు కొన్ని హాలీవుడ్ సినిమాలో ఉన్న డార్క్ యాక్షన్ సన్నివేశాలను బీట్ చేసే విధంగా ఉంటాయని కొందరు అంటున్నారు. ముఖ్యంగా సినిమాలోని విలన్ గ్రూప్ సభ్యులను ఏకంగా నరమాంస భక్షకులుగా చూపించబోతున్నట్లుగా తెలుస్తోంది. ఒక స్టార్ హీరో సినిమాలో చూపించకూడని.. ఇప్పటి వరకు చూపించని వైల్డ్ యాక్షన్ ను ఈ సినిమాలో చూపించబోతున్నట్లుగా ఇప్పటికే యూనిట్ సభ్యులు క్లారిటీ ఇచ్చారు. గతంలో అర్జున్ రెడ్డి లో అంతకు మించి అన్నట్లుగా రొమాన్స్ చూపించడం ద్వారా సక్సెస్ ను దక్కించుకున్న సందీప్ వంగ ఇప్పుడు యానిమల్ లో కూడా అంతకు మించి అన్నట్లుగా యాక్షన్ ను, వయలెన్స్ ను చూపించడం ద్వారా హిట్ కొట్టే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి అనిపిస్తుంది. ఏం జరుగుతుందో చూడాలి.

## 'భగవంత్ కేసరి'.. అదే రేంజ్ లో బాక్సాఫీస్ జోరు!




దసరా విన్నర్?గా నిలిచిన నటసింహం నందమూరి బాలకృష్ణ 'భగవంత్ కేసరి' ఇంకా బాక్సాఫీస్ వద్ద సక్సెస్? ఫుల్?గా ఆడుతోంది. విడుదలైన తొమ్మిది రోజులైనా ఇంకా రెస్పాన్స్ వస్తూనే ఉంది. సాలిడ్ కలెక్షన్స్?తో ఆశ్చర్య పరుస్తోంది. టైగర్ నాగేశ్వరరావు – విజయ్ లియో వంటి హై లెవెల్ బజ్? సినిమాలను అధిగమించి మరీ పైసలను అందుకుంటోంది. చూస్తుంటే ఈ చిత్రం ఈ వారం పూర్తయ్యే లోగా లాభాలు అందుకునే అవకాశాలు ఉన్నాయని ట్రేడ్ వర్గాలు అంటున్నాయి. ఇప్పటికే 85 శాతం కన్నా ఎక్కువ మొత్తాన్ని రికవరీ చేసిందని బయటకు కథనాలు కనిపిస్తున్నాయి. తాజాగా తొమ్మిది రోజుల్లో ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఎంత వసూలు చేసిందో వివరాలు బయటకు వచ్చాయి. 9 రోజుల్లో.. నైజాంలో రూ. 15.22 కోట్లు, సీడెడ్‌లో రూ. 12.06కోట్లు, ఉత్తరాంధ్రలో రూ. 5.17 కోట్లు, ఈస్ట్ గోదావరిలో రూ. 2.79 కోట్లు, వెస్ట్ గోదావరిలో రూ. 2.44 కోట్లు, గుంటూరులో రూ. 5.36 కోట్లు లక్షలు, కృష్ణాలో రూ. 3.01కోట్లు, నెల్లూరులో రూ. 2.07 కోట్లు వచ్చాయని సమాచారం అందింది. ఇక కర్ణాకట, రెస్ట్ ఆఫ్ ఇండియా కలిపి రూ. 4.77 కోట్లు, ఓవర్సీస్? రూ. 7.17కోట్లు వచ్చాయట. మొత్తంగా తొమ్మిది రోజుల్లో భగవంత్ కేసరి ప్రపంచ వ్యాప్తంగా రూ. 60.06కోట్లు షేర్?, 119.51 గ్రాస్? వసూళ్లు వచ్చాయని ట్రేడ్ వర్గాలు తెలిపాయి. బాక్సాఫీస్ వద్ద మొదట్లోనే ఓపెనింగ్స్ గట్టిగా రావడంతో ఈ సినిమా నిర్మాతలకు మంచి ప్రాఫిట్స్ అందించే విధంగా కొనసాగుతోంది. దర్శకుడు అనిల్ రావిపూడి కమర్షియల్ మ్యాజిక్ లోనే మంచి సెంటిమెంట్ కూడా జోడించడంతో ఫ్యామిలీ ఆడియన్స్ చూసేందుకు ఎగబడుతున్నారు. సినిమాలో బాలయ్యతో పాటు యంగ్ బ్యూటీ సెన్సేషనల్ హీరోయిన్ శ్రీలీల కీలక పాత్ర పోషించింది. వీరిద్దరి మధ్య ఎమోషనల్ బాండింగ్?కు ప్రేక్షకులు బాగా కనెక్ట్ అయ్యారు. ఈ చిత్రాన్ని దర్శకుడు అనిల్ రావిపూడి తెరకెక్కించారు. బాలయ్య సరసన కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా.. బాలీవుడ్ స్టార్ యాక్టర్? అర్జున్ రాంపాల్ విలన్‌గా నటించారు. వీరి నటన కూడా అద్భుతంగా ఉందని కామెంట్లు వినిపిస్తున్నాయి. తమన్? అందించిన సంగీతం బాగానే ఆకట్టుకుంది. ఈ చిత్రాన్ని షైన్ స్క్రీన్ స్టూడియోస్ బ్యానర్‌పై సాహు గారపాటి, హరీష్ పెద్ది ప్రొడ్యూస్ చేశారు.

## "ఇండియన్ 2" నుంచి స్పెషల్ అప్డేట్ కి టైం ఫిక్స్..!




యూనివర్సల్ హీరో కమల్ హాసన్ హీరోగా మావెరిక్ దర్శకుడు శంకర్ తెరకెక్కిస్తున్న భారీ పాన్ ఇండియా చిత్రం "ఇండియన్ 2" కోసం అందరికీ తెలిసిందే. మరి ఈ భారీ చిత్రం ఓ ఫ్రాంచైజ్ గా తెరకెక్కిస్తుండగా ఈ సినిమా కోసం పాన్ ఇండియా ఆడియెన్స్ మంచి ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అయితే ఎప్పుడో కంప్లీట్ కావాల్సిన ఈ చిత్రం పలు కారణాలు చేత ఆలస్యం అయ్యింది. ఇక ఎట్టకేలకు శంకర్ మళ్ళీ స్టార్ట్ చేసి షూటింగ్ పై ఎప్పటికప్పుడు ఇంట్రెస్టింగ్ అప్డేట్స్ ని తాను అందించగా ఇప్పుడు మరో సాలిడ్ అప్డేట్ ని అయితే అందించారు. దీనిని అయితే రేపు ఉదయం 11 గంటలకి రివీల్ చేస్తున్నట్టుగా కన్ఫర్మ్ చేశారు. అయితే ఇన్ని రోజులు షూట్ పై అప్డేట్ ఇచ్చిన శంకర్ ఈసారి మాత్రం స్పెషల్ అప్డేట్ ని రివీల్ చేయబోతున్నారు అనిపిస్తుంది. చూడాలి మరి సినిమా రిలీజ్ కి సంబంధించి ఏమన్నా అప్డేట్ అందిస్తారేమో అనేది.



Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.